ప్రజాశక్తి

మంగళవారం 12 ఆగస్టు 2025 8 పేజీలు

తిరుపతి చిత్తూరు



తిరుపతిలో..

శ్రీకాళహస్తిలో..

స్మార్ట్‌మీటర్లు బిగించొద్దు

- వామపక్ష, ప్రజాసంఘాల నిరసనలు
- జిల్లావ్యాప్తంగా దద్దరిల్లిన విద్యుత్ కార్యాలయాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

'స్మార్ట్‌మీటర్ల పేరుతో అదానీ చేస్తున్న ప్రజాదోపిడీని అడ్డుకోవాలి.. బలవంతంగా స్మార్ట్ మీటర్లు పెడితే ఫిర్యాదు చేయాలి' అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా కె.నారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేందుకే దేశంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి

గూడూరులో..

ప్రభుత్వం తపన పడుతున్నాయన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించడం అంటే ప్రజలను నిలువుదోపిడీ చేయడమేనన్నారు. ఇప్పటికే ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్ యాజమాన్యాలు దోచుకుంటున్నాయని, తాజాగా స్మార్ట్ మీటర్ల వ్యవహారాన్ని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు విద్యుత్ షాక్ రుచి గతంలో బషీర్‌బాగ్ ఘటనతో బాగా తెలుసన్నారు. చంద్రబాబుకు ప్రజలు కావాలో, మోడీ, అదానీ కావాలో తేల్చుకోవాలన్నారు. స్మార్ట్‌మీటర్లను పగలగొట్టి, అవసరమైతే జైళ్లు నింపుదాం, దోపిడీని ఆపుదాం అన్నారు. వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఎస్‌పిడిసిఎల్ సిఎండి ఆఫీసులో సగం అదానీ ఆఫీసుగా మార్చారని విమర్శించారు. ఇఆర్‌సి సైతం అదానీ, షిరిడీసాయి కంపెనీలకు

2లో

పోరాట ఫలితంగా తెరచుకున్న పాఠశాల

తడకండ్రిగ పాఠశాలను 'పోరాడి సాధించారు'

ప్రజాశక్తి - తడ

మండలంలోని తడకండ్రిగ దళితవాడ పాఠశాలను ఎట్టకేలకు గ్రామస్తులు దక్కించుకున్నారు. గత రెండు నెలలుగా 'మా పాఠశాల మాకే కావాలి' అంటూ గ్రామస్తులు, తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపకుండా దీర్ఘకాలిక పోరాటం నడిపారు. దీంతో సోమవారం ఎంఇఒ మల్లికార్జునరావు, డిఇఒలతో ఎంఎల్‌ఎ నెలవల విజయశ్రీ, నాయకులు పల్లిపాళెం రవి ఒప్పించారు. గ్రామస్తులకు అనుకూలంగా నిర్ణయం చేశారు. దీంతో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకూ తమ గ్రామంలోనే ఉండేలా నిర్ణయం చేశారు. దీంతో గ్రామస్తులు ఎంఎల్‌ఎకు కృతజ్ఞతలు తెలిపారు.

టిపి కోట మోడల్ స్కూల్లో మోగిన 'వాటర్ బెల్'

ప్రజాశక్తి - నాగలాపురం

టిపి కోట ప్రభుత్వ మోడల్ ప్రైమరీ పాఠశాలలో వాటర్ బెల్ కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. కేరళ రాష్ట్రంలో విజయవంతమైన ఈ వాటర్‌బెల్ కార్యక్రమాన్ని తమ పాఠశాలలోనూ అమలు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు వీరమంగళం వెంకటరమణ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం రెండు వేళల్లోనూ స్వల్ప విరామానికి అర్ధగంట ముందు వాటర్ బెల్‌ను అమలు చేస్తున్నారు. విద్యార్థులు ఆ బెల్ మోగినపుడు తప్పనిసరిగా మంచినీళ్లు తాగేలా అవగాహన కల్పించినట్లు 'ప్రజాశక్తి'కి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పి.స్టెల్లా మేరి, జి.వెంకటరమణయ్య స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

మాజీ ఎంఎల్‌ఎ చెంచురెడ్డి ఇకలేరు..! 3లో

రైతుకు ఊరటనిస్తున్న పూలసాగు..! 8లో

వార్త తరువాయి..

స్మార్ట్‌మీటర్లు బిగించొద్దు

లొంగిపోయేలా వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ది నాలుకో, తాటిమట్టో అర్థం కావడం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు పగలగొట్టాలని పిలుపునిచ్చి, ఇపుడే అదే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వినియోగదారుల అనుమతి లేకుండా దొంగతనంగా స్మార్ట్ మీటర్‌ను అమర్చడం విడ్డూరమన్నారు. నారా లోకేష్ జగన్ విధానాలను అమలు చేస్తూ, వైసిపి జెండాలను పట్టుకునేలా వ్యవహరిస్తుండటం సిగ్గుచేటన్నారు. వైస్ జగన్, నారా చంద్రబాబూ ఇద్దరూ ఒకటేనని అన్నారు. కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి యూనిట్‌ను రూ.3.90కి కొనుగోలు చేసేందుకు సిద్ధపడుతుందన్నారు. ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఈనెల 28వ తేదీన భారీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అనంతరం ఎస్‌పిడిసిఎల్ సిఎండికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.సుబ్రమణ్యం, వేణుగోపాల్, బాలసుబ్రమణ్యం, జయచంద్ర, సాయిలక్ష్మి, నరేంద్ర, బుజ్జి, కెఆర్‌ఎస్, మురళి, విశ్వనాథ్, రాధాక్రిష్ణ, ఎన్‌డి రవి, సిపిఐఎంఎల్ నాయకులు పాటూరు వెంకటరత్నం, లోకేష్ పాల్గొన్నారు.

- **నాగలాపురంలో** విద్యుత్ కార్యాలయం వద్ద మండల నాయకులు ఆర్.మురగేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యుత్ మండల అధికారి మునికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యకాసం నాయకులు పద్మ, దక్షిణామూర్తి, పార్థీబన్, కస్తూరి, కన్నెప్పన్, మణి పాల్గొన్నారు.

- **బిఎన్ కండ్రిగలో**.. సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు రమణయ్య, ధర్మయ్య ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు బాలగురవయ్య, సుబ్బయ్య, చంద్రయ్య, సుబ్రమణ్యం, బాబు, చంద్రమ్మ పాల్గొన్నారు.

- **రేణిగుంట** కరెంట్ ఆఫీసు వద్ద నిరసన తెలిపారు. రేణిగుంట టౌన్ కార్యదర్శి కొండ్రెడ్డి ఈశ్వరమ్మ మాట్లాడుతూ 'స్మార్ట్ మీటర్ మీ అనుమతి లేకుండా బలవంతంగా బిగిస్తే మీరు వెంటనే 100కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు' అని చెప్పారు. నాయకులు దిలీప్‌బాష, రాజశేఖర్, సెల్వరాజ్, శివానందం, ఎంపిటిసి ఎన్.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

- **గూడూరు** టవర్‌క్లాక్ సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు జోగి శివకుమార్, సిహెచ్ ప్రభాకర్, టి.వెంకటరామిరెడ్డి, బివి రమణయ్య, పుట్టా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

- **పుత్తూరు టౌన్‌లో..** విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఎం, సిపిఐ నాయకులు ఆర్.వెంకటేష్, ఒ.రమణయ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎ.విజయ్, కెఆర్ సుబ్రమణ్యం, ఒ.రమణయ్య పాల్గొన్నారు. **- రామచంద్రాపురం (చంద్రగిరి)లో...** సిపిఐ కార్యదర్శి ఎన్.శ్రీరాములు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఏడి శేషారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కెవైరాజా, మునిరత్నమనాయుడు పాల్గొన్నారు.

- **శ్రీకాళహస్తిలో** విద్యుత్ కార్యాలయం వద్ద వామపక్షాలు ధర్నా నిర్వహించాయి. సిపిఎం, సిపిఐ ప్రాంతీయ కార్యదర్శులు గంధం మణి, జనమాల గురవయ్య మాట్లాడుతూ ప్రజల సంపదను లూఠీ చేయడమే కాకుండా, ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం సరైంది కాదన్నారు. సెకీ ఒప్పందాన్ని రద్దు చేసి అదానీ అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, వెంకటేష్, గురునాథం, సిపిఐ నాయకులు శివకుమార్, గోపి, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జాకీర్, ఆవాజ్ నాయకులు లాల్ బాషా, ఆలీ, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

- **కెవిబిపురంలో..** సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. నాయకులు నాగలాపురం నాగరాజు, వెంకటేశు, చంద్రయ్య, శంకరయ్య, రమణయ్య, వెంకటమ్మ, పద్మమ్మ పాల్గొన్నారు. **- ఏర్పేడులో..** రైతుసంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఎఇ కార్యాలయం వద్ద ధర్నా నిర్వమించారు. నాయకులు రంగయ్య, కరీముల్లా, రాంబాబు, వెంకటాద్రి, గిరి, మస్తాన్, రుద్రయ్య పాల్గొన్నారు.

వారానికే 'నో స్టాక్' బోర్డులు

- అదనపు స్టాక్ ఇస్తేనే అందరికీ..
- 15రోజుల రేషన్ పంపిణీ ఉత్తిదే
- తామేం చేయలేమంటున్న డీలర్లు
- గోడౌన్‌లోనే తప్పుడు తూకాలు
- కందిపప్పు, రాగులు ప్రకటనల్లోనే
- 15శాతం పేదలు పస్తులతోనే...

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'ప్రతినెలా 82-88 శాతమే రేషన్ పంపిణీ జరుగుతోంది.. వారం పది రోజులకే 'నోస్టాక్' బోర్డులు ఉంటున్నాయి.. ప్రతినెలా రేషన్ వినియోగదారులకు తగినట్లుగా గోడౌన్ నుంచి బియ్యం వస్తే, వచ్చిన బియ్యం ఏమవుతున్నాయి.. ప్రతినెలా 15 వరకూ రేషన్ పంపిణీ చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రో నాదెండ్ల మనోహర్ పదేపదే చెబుతున్న మాటలు ఉత్తిదే.. కందిపప్పు, రాగులు ఇస్తామని ప్రకటనలు, ప్రగల్భాలు తప్ప కేవలం చక్కెర, బియ్యంతోనే సరిపెట్టేస్తున్నారు. ఒకనెల ఏదైనా ఇబ్బందితో పేదలు బియ్యం తీసుకోకపోతే, ఆ తరువాతి నెలలో రెండు నెలలు ఇచ్చేలా చర్యలూ లేవు. దీంతో తిరుపతి జిల్లాలో దాదాపు 15శాతం పేదలు పస్తులతోనో, అప్పులతోనో కాలం గడుపుతున్నారు. గోడౌన్ నుంచి రేషన్ షాపుకు వచ్చేసరికే తూకాల్లో తేడాలు ఉంటున్నాయని, వలస కార్డుదారులు తీసుకోవడంతో స్టాక్ ఉన్నంత వరకూ పంపిణీ చేస్తున్నామని, అదనపు స్టాక్ ఇస్తేనే అందరికీ ఇవ్వగలమని రేషన్ డీలర్లు చేతులెత్తేస్తుండటం గమనార్హం.

తిరుపతి జిల్లాలో దాదాపు 1256 రేషన్ షాపులు ఉన్నాయి. 5 లక్షల 26 వేల మంది తెల్లకార్డులు కలిగి ఉన్నారు. కడప, అన్నమయ్య, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి వలసొచ్చి తిరుపతిలో ఉంటున్నవారు 80వేల మంది ఉన్నట్లు అంచనా. అయితే పౌరసరఫరాల శాఖ వారు కేవలం 5 లక్షల 26వేల మందికి సరిపడా సరుకులనే డీలర్లకు పంపుతున్నారు. అయితే వలసొచ్చిన వారూ కొన్ని షాపుల్లో తీసుకోవడంతో 'స్థానికులకు' సరిపోవడం లేదన్నది డీలర్ల వాదన. తిరుపతి మార్కెట్‌యార్డు వద్ద పౌరసరఫరాల గోడౌన్ ఉంది. ఆ గోడౌన్ నుంచే జిల్లావ్యాప్తంగా నిత్యావసర సరుకులను రేషన్‌షాపులకు తరలిస్తారు. గోడౌన్ నుంచి లారీలో బియ్యం, చక్కెర తరలించేటపుడే తూకాల్లో తేడా ఉంటుందన్నది డీలర్ల వాదన. దీంతో ప్రతి లబ్దిదారునికి బియ్యం రెండు మూడు కేజీలు తక్కువగానే ఇస్తుంటారు. తిరుపతిలో దాదాపు వారం పదిరోజులకే 'నోస్టాక్' బోర్డులు వెలుస్తున్నాయి. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని కార్డుదారులు వాపోతున్నారు. కనీసం ఒక నెల తీసుకోకపోతే, మరుసటి నెలలో ఇచ్చేలా కూడా చర్యలు తీసుకోవడం లేదు. ప్రతినెలా దాదాపు 15శాతం బియ్యం ఏమవుతున్నాయో ఉన్నతాధికారులకే తెలియాల్సి ఉంది. ఎక్కడైతే వలసదారులు తీసుకుంటున్నారో, ఆయా ప్రాంతాల్లో అదనపు స్టాక్ పంపించే చర్యలూ లేకపోవడంతో డీలర్లకు తలనొప్పిగా మారింది. వారం రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు, డిఆర్‌ఒకు, అర్బన్ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా, ధర్నాలు చేసినా 'పరిష్కరిస్తాం' అని చెప్పడం తప్ప, స్థానికులకు, వలసదారులకు సరిపడా అదనపు 'స్టాక్' పంపించడంలో లోపం స్పష్టంగా కనిపిస్తోంది. 'ప్రత్యేక' కోటా విడుదల చేస్తామని చెప్పడమే తప్ప, సరిపడా ఇవ్వడం లేదన్నది సిపిఎం విమర్శ.

300 మంది బయటివారే : నాగేశ్వరరావు, రేషన్ డీలర్

మా రేషన్ షాపులో 500 కార్డుదారులు ఉన్నారు. ఇందులో 300 మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నవారు ఉన్నారు. దీంతో స్థానికులు 300 మందికి రేషన్ సరుకులు అందడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు అదనంగా స్టాక్ పంపిణీ చేస్తేనే అందరికీ ఇవ్వగలం. ప్రతినెలా అదనపు స్టాక్‌ను ప్రభుత్వం విడుదల చేయాలి.

82శాతం పంపిణీ చేస్తున్నాం : శేషాచలంరాజు, పౌరసరఫరాల అధికారి

తిరుపతి జిల్లాలో సోమవారం నాటికి 82శాతం రేషన్ పంపిణీ జరిగింది. ఇంకా నాలుగు రోజుల పాటు రేషన్ సరఫరా చేస్తాం. ప్రతినెలా 88 శాతం జరుగుతోంది. ప్రతి కార్డుదారునికి నిత్యావసర వస్తువులు ఇవ్వాలనే డీలర్లకు ఆదేశాలు ఇచ్చాం. తిరుపతిలో వలసలు ఎక్కువమంది ఉండటం వల్ల అదనపు స్టాక్ మంజూరు కోసం కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాం. అనుమతి ఇచ్చిన వెంటనే డీలర్లకు అదనపు స్టాక్ పంపిస్తాం.

ప్రతినెలా 15వరకూ రేషన్ ఇవ్వాలి : సిపిఎం

'తిరుపతి జిల్లాలో రేషన్‌కార్డులు ఉన్న వారికి ప్రతినెలా 10శాతం మందికి బియ్యం అందడం లేదు. ప్రతినెలా 15వ తేదీ వరకూ ఇస్తామని చెబుతున్నా ఆచరణలో ఇవ్వడం లేదు' అంటూ పౌరసరఫరాల కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ప్రతి రేషన్ షాపుకు పది శాతం అదనంగా రేషన్ అందిస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఇచ్చిన హామీ అమలు చేయకపోవడంతో గత నెలలో 65 వేల మందికి రేషన్ బియ్యం అందలేదు. ఈనెలలోనూ పదో తేదీకల్లా 'నో స్టాక్' బోర్డులు పెట్టేశారు. ఇచ్చే రేషన్ కొలతల్లోనూ తేడాలుంటున్నాయి. తనిఖీ చేయాల్సిన సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్లు వేరే పనుల్లో విధులు నిర్వహిస్తున్నారు. దీంతో పేదలు పస్తులతో ఉండాల్సి వస్తోందన్నారు. వేణు, మాధవ్, లక్ష్మి, బుజ్జి, నరేంద్ర, రాధాక్రిష్ణ పాల్గొన్నారు.

తరగతి గదినుంచే దేశాభివృద్ధి : డిఇఒ

ప్రజాశక్తి - క్యాంపస్

దేశాభివద్ధి తరగతి గదుల నుంచే ప్రారంభమవుతుందని టిటిడి డిఇఓ వెంకట సునీల్ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 74వ కళాశాల వ్యవస్థాపక దినోత్సవాన్ని శ్రీసరస్వతీ దేవి అమ్మవారి అభిషేకాది పూజా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. తిరుమల నారాయణమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాశాఖాధికారి వెంకట సునీల్ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థినులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అప్పుడే దేశాభివద్ధి తరగతి గది నుంచే ప్రారంభమవుతుందన్నారు. విద్యార్థినులు గురువులు చెప్పిన విషయాలను శ్రద్ధగా విని ఆచరణలో పెట్టాలన్నారు. విద్యార్థినులు కేవలం మార్కుల కోసం చదవకుండా మంచి ప్రవర్తనతో మెలగాలన్నారు. తీసుకున్న కోర్సులను ఇష్టంతో చదివినప్పుడు ఉన్నత స్థాయికి చేరుకుంటారని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. తెలివితో పాటు, మానవీయ విలువలు, ఆధ్యాత్మికతను కలిగి ఉండాలన్నారు. విశ్రాంత ఫిలాసఫీ విభాగాధిపతి డా.పి. రుక్మిణమ్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్రాంత జువాలజీ విభాగాధిపతి డా. నిగార్ సుల్తానా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిల్ ఇంచార్జ్ బి. జ్యోతి, ఉమారాణి, సి. భువనేశ్వరీ దేవి, వార్డెన్ సాయికుమారి పాల్గొన్నారు.

దొంగల లెక్కలు తేలుస్తాం : బొజ్జల

గ్రీవెన్స్ సెల్ కు ఫిర్యాదుల వెల్లువ

ప్రజాశక్తి–శ్రీకాళహస్తి

వైసీపీ ప్రభుత్వ హయాంలో దొంగల చేతికి డిజిటల్ 'కీ' ఇచ్చి రాత్రికి రాత్రే భూమి రికార్డులు తారుమారు చేశారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. త్వరలోనే ఆ దొంగల లెక్కలన్నీ తేలుస్తామని హెచ్చరించారు. స్థానిక పిఆర్ గెస్ట్ హౌస్ లో సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ హాజరయ్యారు. అర్జీదారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సుమారు 2 వేలకు పైగా అర్జీలు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీటిలో 99 శాతం అర్జీలు రెవెన్యూ పరిధిలోనివేనని తెలిపారు. ముఖ్యంగా ఏర్పేడు మండలంలోని ఓ మాజీ వైసీపీ నేతపై అత్యధికంగా ఫిర్యాదులు అందాయని వివరించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు వైసీపీ నాయకులకు తొత్తులుగా మారి అమాయకుల భూములను తారుమారు చేశారని మండిపడ్డారు. రాజీవ్ నగర్ లో చోటు చేసుకున్న భూ అక్రమాలన్నిటిపై విచారణ పూర్తయిందనీ, త్వరలోనే దొంగలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్యాకాంతమైన పట్టాలను రద్దుచేసి అర్హులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

తిరుపతి ఎయిర్‌పోర్టు నష్టం రూ.363 కోట్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నష్టాల్లో కూరుకుపోయింది. పేరుకు తగినట్లుగా అంతర్జాతీయ విమాన సర్వీసులు నడపకపోవడం, అభివృద్ధి చేయకపోవడం కేంద్రం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఏడాది రూ.363 కోట్లు నష్టాల్లోఉన్నట్లు విమానయాన శాఖ అధికారులు తేల్చారు. అదానీ చేతిలో పెట్టేందుకే ఉద్దేశపూర్వకంగానే కేంద్రం నష్టాల్లోకి తీసుకెళ్లినట్లు విమర్శలున్నాయి. రన్‌వే, ఎయిర్‌పోర్టు విస్తరణ పనులకు నిధుల కేటాయింపు తప్ప, విమానాశ్రయ అభివృద్ధికి ఏమాత్రం నిధులివ్వలేదు. వెరశి తిరుపతి విమనాశ్రయం అప్పుల్లో ఉంది.

తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేలా నాలుగు దశాబ్దాల క్రితం రేణిగుంట విమానాశ్రయాన్ని నిర్మించారు. ఇప్పటివరకూ 15 విమాన సర్వీసులు మాత్రమే రాకపోకలు సాగిస్తున్నాయి. ఢిల్లీ, విశాఖ, విజయవాడ, బెంగుళూరు, మంగుళూరుకు ఈ సర్వీసులను నడుపుతున్నారు. 2017లో అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దుతామని అప్పటి, ఇప్పటి ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. అయితే ఒక్క అంతర్జాతీయ విమానం ఎగురలేదు. ఇప్పటికీ కువైట్, దుబాయ్, మస్కట్ ప్రాంతాలకు పనుల నిమిత్తం వెళ్లే వలసదారులు బెంగుళూరు, చెన్నయ్ విమానాశ్రయాలకు వెళ్లే వెళ్లాల్సి ఉంటుంది. ఈ సంఖ్య వేలాది మంది ఉన్నా, తిరుపతి నుంచి విదేశాలకు విమానాలను డైరెక్టుగా ప్రారంభించకపోవడం ఆ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం.

దేశంలోనే అత్యంత ప్రయాణికుల ఆదరణ తిరుపతి విమానాశ్రయానికి ఉంది. అందుకు అనుగుణంగా విమానాలను నడపకపోవడం, మాల్స్, క్యాంటిన్లు ఇతరత్రా సౌకర్యాలకు అవకాశాలు ఇవ్వకపోవడంతో అభివృద్ధికి ఆమడదూరంలోనే ఉంది.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కడప, తిరుపతి విమానాశ్రయాలు నష్టాల్లో ఉన్నాయని ఎయిర్‌పోర్టు అథారిటీ ప్రకటించింది.

గుర్తు తెలిని వాహనం ఢీకొని కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి - కార్వేటినగరం: గుర్తు తెలియని వాహనం ఢీ కొన్ని కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన మండలంలోని కుప్పానగుంట సమీపంలో చిత్తూరు- పుత్తూరు జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా... కార్వేటినగరం బీసీ కాలనీకి చెందిన అయ్యప్ప(42) పుత్తూరు ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో భాగంగా ఆదివారం రాత్రి విధుల్లో భాగంగా ఓ కేసులో విచారణ కోసం కార్వేటినగరం వస్తూ మార్గమధ్య కుప్పానిగుంట సమీపంలోని చిన్నకనుమ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు చెబుతున్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి తల్లిదండ్రులతో పాటు బార్య. ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మృత దేహంపై పూల మాల వేసి నివాళ్ల ఆర్పించారు. అలాగే పుత్తూరు డీఎస్పీ రవికుమార్. నగరి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్, స్థానిక సీఐ హనుమంతప్ప పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. అయ్యప్ప కుటుంభానికి తిరుపతి ఎస్పీ హర్షవర్ధనారాజు రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం పరంగా కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటానని వారికి భరోసా కల్పించారు. అదే విధంగా ఏఆర్ కానిస్టేబుల్ యూనియన్ ఆధ్వర్యంలో అయ్యప్ప కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించి దేహంపై పూల మాల వేసి కన్నీటి పర్యాంతం మయ్యారు. సోమవారం తన స్వగ్రామం కార్వేటినగరంలో పోలీస్‌అంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి, పూతలపట్టు: గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని సోమవారం మధ్యాహ్నం ఎం బండపల్లి బస్టాండ్ వద్ద పూతలపట్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాలు మేరకు పూతలపట్టు మండలం ఎం బండపల్లి గ్రామానికి చెందిన గేవినమ్మ, నెల్లూరు జిల్లాకు చెందిన విగ్నేష్ మనోహర్‌లు గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 1.1 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.2.15,000 లక్షల విలువ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ కృష్ణమోహన్ వివరించారు.

మద్యం దుకాణంలో రూ.1. 9 లక్షలు నగదు చోరీ

ప్రజాశక్తి - రొంపిచర్ల: రొంపిచర్ల మండలం కేంద్రంలోని ప్రైవేటు మద్యం దుకాణంలో నగదు, మద్యం చోరేకి గురైనట్లు మద్యం దుకాణదారు వెంకట సాయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పదులు పేట సమీపంలో ఉన్న ఎస్ వి బ్రాందీ షాపులో ఆదివారం రాత్రి 10. 20 గంటల వరకు తాము ఉన్నామని తెలిపారు. అయితే రాత్రి ఒక గంట ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు గోడకు రంధ్రం వేసి చోరీకి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. మద్యం షాప్ లో ఉన్న లాకర్లో 1.88 లక్షల నగదును, అలాగే తొమ్మిది వేల విలువచేసే మూడు మద్యం బాటిళ్లను చోరీ చేశారని తెలిపారు. రొంపిచర్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై సుబ్బారెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిపై కేసు నమోదు

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయం ముందు రాజకీయ వ్యాఖ్యలు చేసిన కేసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డిపై తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై టీటీడీ విజిలెన్స్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. ఐపీసీ క్రైం నెంబర్ 47/2025 అండర్ సెక్షన్ 223 బీఎన్ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 38 వినతులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 38 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఫోన్ ద్వారా 13 మంది తమ సమస్యలు తెలుపగా, 25 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, శైలజలు తమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. కనక భూషణ్ లే అవుట్‌లో కుక్కల బెడద, గొల్లవాని గుంట, రాయల వారి వీధిల్లో డ్రైనేజీ సమస్య, వరదరాజ నగర్‌లో చెత్త సమస్యలను పరిష్కరించాలని వినతులు ఇచ్చారు. గొల్లవాని గుంటలో రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని, సుబ్బారెడ్డి నగర్ రెండవ లైన్ లో రోడ్డు మరమ్మత్తులు చేయాలని, జబ్బార్ లే అవుట్‌లో పార్కు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని కోరారు. ఇంకా వివిధ ప్రాంతాల్లో డ్రైనేజి, రోడ్లు నిర్మించాలని వినతులు అందాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి ఇకలేరు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి(92) అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చెంచురెడ్డి తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం చికిత్స పొందు తూ మృతి చెందారు. తాటిపర్తి చెంచురెడ్డి సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగారు. పలు పర్యాయాలు ఓటములు పలకరించినా నిరుత్సాహపడకుండా పోరాడి ఎట్టకేలకు 1988లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1988లో ఉప ఎన్నిక జరగగా అప్పటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండుగారి శ్రీరామమూర్తిపై కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అంతకుముందు 1978లో జనతా పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 1983లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం మూటగట్టుకున్నారు. 1985లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి టిడిపి అభ్యర్థి సత్రవాడ మునిరామయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే సత్రవాడ ముని రామయ్య ఎంపిక చెల్లదనీ, ఆయన ఓ రైల్వే కాంట్రాక్టర్ అంటూ కోర్టు మెట్లు ఎక్కి విజయం సాధించారు. దీంతో కోర్టు సత్రవాడపై అనర్హత వేటు వేయడంతో 1988లో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో టిడిపి నుంచి కొండుగారి శ్రీరామమూర్తి ఉప ఎన్నిక బరిలో దిగగా, కాంగ్రెస్ నుంచి యధావిధిగా తాటిపర్తి పోటీపడ్డారు. ఈ ఉప ఎన్నిక సందర్భంగా శ్రీకాళహస్తిలో సినీ తారలు సందడి చేశారు. టిడిపి తరపున ఎన్టీ రామారావు తదితరులు పెద్ద ఎత్తున ప్రచారం చేయగా, కాంగ్రెస్ తరపున సూపర్ స్టార్ కృష్ణ, జమున లాంటి వాళ్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అయితే ఉప ఎన్నిక పోటీలో మాత్రం విజయం చెంచు రెడ్డిని వరించింది. తదనంతర కాలంలో ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. వైసిపి ఆవిర్భావం నుంచి తిరిగి రాజకీయాల్లోకి వచ్చారు. చెంచు రెడ్డి మృతి పట్ల మాజీ కేంద్రమంత్రి చింతామోహన్, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూద్ రెడ్డి, వైసీపీ సీనియర్ నేత ఉన్నం వాసుదేవ నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఓ పెద్ద దిక్కును కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఆసుపత్రి రోడ్డు ప్రాంతంలోని కుషల్ ఎలక్ట్రానిక్స్ షాప్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. గూడూరు ఇన్చార్జి అగ్నిమాపక అధికారి విజయ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో షాపు దగ్ధమైందన్నారు. సుమారు ఐదు లక్షల రూపాయల మేరకు నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారన్నారు. కేసు దర్యాప్తు చేస్తామన్నామని తెలిపారు.

IN THE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM SPECIAL JUIDICIAL MAGISTRATE OF I[ST] CLASS FOR EXCISE : CHITTOOR
O.S. No: 130 of 2023

Between:-
E.R.Vijaya Lakshmi & another ...Plaintiffs
And:-
R.M. Margababandhu and others ...Defendants

SUIT SUMMONS TO DEFENDANS 5,6,7& 12

To
D-5. S. Parthasarathy, S/O. S. Narayana swamy, Hindu, aged about 68 years, resident of D.No. 4-1953, Durganagar Colony, Greamspet, Chittoor District.
D-6. G. Jyothi, W/O. G. Ramesh, Hindu, aged about 45 years, residing at D.No.16-596,Vepamanu Street,Chittoor.
D-7. P. Haripriya, W/O. P. Sreenivasulu, Hindu, aged about 35 years, resident of D.No. 4-1663, Chamundeswari Street, Durganagar Colony, Greamspet, Chittoor.
D-12. P.R. Umapathi, S/O. P.C. Rama Naidu, Hindu, aged about 49 years, resident of D.No. 20-27, Naidu Buildings, Chittoor town and District.
Sir/Madam
Please take notice that the above Suit filed against you and posted to **22-08-2025** for your appearance. Therefore, please be present either by person or through your advocate before the above court by **10-30 A.M. on 22-08-2025** and file your counter if any in the above matter without fail, otherwise, the above matter will be decided ex-parte.

Sd/- **K.PATTABHI**
Advocate for Plaintiffs

IN THE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM SPECIAL JUIDICIAL MAGISTRATE OF I[ST] CLASS FOR EXCISE : CHITTOOR
I.A. No: 14 of 2023
O.S. No: 130 of 2023

Between:-
E.R.Vijaya Lakshmi & another ...Petitioners/Plaintiffs
And:-
R.M. Margababandhu and others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENTS 5,6,7& 12

To
R-5. S.Parthasarathy, S/O. S. Narayana swamy, Hindu, aged about 68 years, resident of D.No. 4-1953, Durganagar Colony, Greamspet, Chittoor District.
R-6. G. Jyothi, W/O. G. Ramesh, Hindu, aged about 45 years, residing at D.No.16-596,Vepamanu Street,Chittoor.
R-7. P. Haripriya, W/O. P. Sreenivasulu, Hindu, aged about 35 years, resident of D.No. 4-1663, Chamundeswari Street, Durganagar Colony, Greamspet, Chittoor.
R-12. P.R. Umapathi, S/O. P.C. Rama Naidu, Hindu, aged about 49 years, resident of D.No. 20-27, Naidu Buildings, Chittoor town and District.
Sir/Madam, Please take notice that the above **I.A. 14 of 2023** filed against you and posted to **22-08-2025** for your appearance. Therefore, please be present either by person or through your advocate before the above court by **10-30 A.M. on 22-08-2025** and file your counter if any in the above matter without fail, otherwise, the above matter will be decided ex-parte.

Sd/- **K.PATTABHI**
Advocate for Petitioners/Plaintiffs

IN THE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM SPECIAL JUIDICIAL MAGISTRATE OF I[ST] CLASS FOR EXCISE : CHITTOOR
I.A. No: 17 of 2023
O.S. No: 130 of 2023

Between:-
E.R.Vijaya Lakshmi & another ...Petitioners/Plaintiffs
And:-
R.M. Margababandhu and others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENTS 5,6,7& 12

To
R-5. S. Parthasarathy, S/O. S. Narayana swamy, Hindu, aged about 68 years, resident of D.No. 4-1953, Durganagar Colony, Greamspet, Chittoor District.
R-6. G. Jyothi, W/O. G. Ramesh, Hindu, aged about 45 years, residing at D.No.16-596,Vepamanu Street,Chittoor.
R-7. P. Haripriya, W/O. P. Sreenivasulu, Hindu, aged about 35 years, resident of D.No. 4-1663, Chamundeswari Street, Durganagar Colony, Greamspet, Chittoor.
R-12. P.R. Umapathi, S/O. P.C. Rama Naidu, Hindu, aged about 49 years, resident of D.No. 20-27, Naidu Buildings, Chittoor town and District.
Sir/Madam, Please take notice that the above **I.A. 17 of 2023** filed against you and posted to **22-08-2025** for your appearance. Therefore, please be present either by person or through your advocate before the above court by **10-30 A.M. on 22-08-2025** and file your counter if any in the above matter without fail, otherwise, the above matter will be decided ex-parte.

Sd/- **K.PATTABHI**
Advocate for Petitioners/Plaintiffs

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT TIRUPATHI
DRK NO. 167/ 2024

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt Ltd,
Gudur Branch, Rep by its Legal Officer - DISPUTANT
VERSUS
Mr. Baliboyena Audi Narayana
& Others - OPPONENTS

NOTICE

To,
Opp-2: Mr. Kalapati Ramanaiahm,
S/o Subramanyam aged about 54 Years., Resident at Kammavaripalem, Village-524410, Kadivedu Post, Chillakuru Mandal, SPSR Nellore District.
Opp-3: Mr. Doddaga Suresh,
S/o. **Venkata Subbaiah,** aged about 45 Years., Resident at Ozili Village-524402, Ozili Mandal, Ozili Post, SPSR Nellore District.
Opp-4: Mr. Siddu Sankaraiah,
S/o. **Rangadasu,** aged about 51 Years., Resident at D.No: 4-17-38, Lakshmana Nagar, Beri Peta-524126, Naidupeta, SPSR Nellore District.
Opp-5: Mr. Chitteti Aiahppa,
S/o. **Venkata Subbaiah,** aged about 39 Years., Resident at Ozili Village-524402, Ozili Mandal, Ozili Post, SPSR Nellore District.
Opp-6: Mr. Mummadi Subba Rao,
S/o. **Krishnaiah,** aged about 57 Years., Resident at Manamala Village- 524402, Ozili Mandal, SPSR Nellore District.

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs. 94,438/-** against you, you are hereby summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on **23-08-2025** at O/o. District Registrar Registration & Stamps Dept., Beside Gowtham Budda Town Ship, KADAPA At **11.00 A.M** in the forenoon to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

DEPUTY REGSTRAR OF CHITS TIRUPATHI

PUBLIC NOTICE

The General Public is hereby informed that as per instructions of my client Chembeti Gnanendra S/o Chembeti Dhanamjayulu Resident of D.No.4-16, west Warthur village, west Warthur Grama panchayat, B.N.Kandriga Mandal, Tirupati District approached my Client's Bank I.e., Induslnd Bank ltd., Tirupati branch with a request to advance of Housing Loan By mortgaging his property described below:

Description and location of the property

Property Situated at Tirupati Dist – Thottambedu sub dist – B.N.Kandriga Mandal -West Warthur Survey group –west warthurgramakantam Sy.No.126 – D.no.4-16 – Assessment No.233 – admeasuring an extent of 1647.375 sq ft or 183.04 sq yards of site – in this 732.37 sq ft of RCC house - in which site bounded on East :Road, West: House of M Prasad, North : Road, South : House of C Ravi, With in these Boundaries, Eastern side – 35 ft or 10.66 mts Western side – 34 ft or 10.36mts, Northern side – 48 ft or 14.63 mts, Southern side – 47 ½ ft or 14.47mts, Total 1647.375 sq ft or 183.04 sq yards of site RCC house measurements, East to west – 23 ½ ft, North – South -31 ½ ft, Admeasuring an extent of 732.37 sq ft of RCC house.

That on behalf of My client I caution the General public, if any person/Institution, is having any objections, claims, interest for the above property, intended person may contact the undersigned with relevant documentary proof substantiating his/her/their objections, claims and disputes etc., within (5) days from the date this notice, failing which my client will proceed with transaction by accepting the above said property as security, as if there are no third party claims or objections in respect of above said property and thereafter no claims or objections will be entertained.

KATARI MAHESH, M.A.,LL.M.,
ADVOCATE,
D.NO.19-12-351,
BAIRAGIPETTADA, TIRUPATI,
CELL:9652405240.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : GUDUR
I.P.NO. 30 / 2025

Devaki Badri Venkata Narayana Gupta - Petitioner
Versus
1. K. Kishore Kumar
2. Y.Ramana Reddy
3. P.J.S. Murali
4. S.Narasinga Rao
5. V.Abhi
6. V.Venkateswarlu
7. Y.Masthan Reddy
8. P.Sankaraiah
9. P.Nitheesh Kumar
10. K.Venkateswara Reddy
11. M.Srinivasulu
12. J.Jaya Lakshmi
13. J.Latha
14. S.Venkateswarlu Reddy
15. P.V.Srinivasulu
16. M.Mithun Kumar
17. B.Kalyana Chakravarthi
18. D.V. Bala Subrahmanyam
19. P.Subashini
20. M.V.Ramanaiah
21. M.Srinivasulu Raju
22. P.Chenna Kesavulu
23. P.Narasimhulu Naidu
24. K.Sampoornamma
25. K.Chandra Sekhar Reddy
26. A.Masthan Naidu
27. P.Nataraja
28. S.Sridhar Reddy
29. S.Ramana Reddy
30. D.Mallikarjuna Rao
31. S.Velugonda Swamy
32. P.Firoz Khan
33. B.Gangadhar Reddy
34. P.Vijayamma
35. S.V.Prasad - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఐ.పి.నెం.**30/2025**ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్ పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే11-09-2025ది** న **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

Sk. Yasdani
K. Hari Prasad
పిటిషనరు తరపు అడ్వకేట్స్,
నెల్లూరు & గూడూరు.

వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: వర్షాల నేపథ్యంలో నగరంలో ఎక్కడా వర్షపునీరు రోడ్లపైకి రాకుండా కాలువల్లో సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం అధికారులతో నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, లోతట్టు ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలో ఎక్కడ వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల్లో పేరుకు పోయిన చెత్త, మట్టి తొలగించాలన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలన్నారు. నీరు నిలిచిన ప్రాంతాలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రతి రోజూ అన్ని వార్డుల్లో పాగింగ్ చేయాలన్నారు. లక్ష్మీపురం వద్ద ఏర్పాటు చేయనున్న కూడలి వివరాలను స్మార్ట్ సిటీ ఈఈ రవి కమిషనర్‌కు వివరించారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, లలిత, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

చంద్రగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి నియోజకవర్గంలో పనపాకం–అనుపల్లె రహదారి ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయిస్తానని, చంద్రగిరి, పాకాల, వెదురు కుప్పం, రామచంద్రాపురం మండలాలకు అనుసంధానంగా రహదారి ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. సోమవారం పనపాకంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరించారు. రేషన్ కార్డులు, ఎన్టీఆర్ భరోసా పించన్లు, ఇంటి పట్టాలు, భూసమస్యలు, పోలీస్ ఔట్ పోస్ట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పనపాకం నుండి అనుపల్లి రోడ్డు, పశు వైద్యశాల ఏర్పాటు వంటి సమస్యలపై వినతలు ఇవ్వగా, పరిష్కారానికి కృషి చేస్తానని నాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిఎంఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ జెడ్పిటిసి రమేష్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు, చంద్రగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గౌస్ బాషా, స్థానిక కూటమి పార్టీల నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నాలుగో రోజూ అధ్యాపకుల నిరసన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్నం భోజన సమయంలో కళాశాల ఆవరణలో నిరసన తెలిపే కార్యక్రమం నాలుగు రోజూ కొనసాగింది. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని విభాగాల్లో బదిలీలు జరిగినా, డిగ్రీ కళాశాలలో ఇంతవరకు బదిలీలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిసిజిటిఏ జిల్లా అధ్యక్షులు నరసింహులు, జిసిటిఏ జిల్లా కార్యదర్శి డాక్టర్ వెంకట కృష్ణయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి డాక్టర్ సుజనా, కళాశాల ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికే వ్యవసాయ రీజనల్ కోడింగ్ సెంటర్

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి): రాయలసీమలోని రైతుల సంక్షేమానికి వ్యవసాయ రీజనల్ కోడింగ్ సెంటర్‌ను ప్రభుత్వం చంద్రగిరిలో ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. సోమవారం చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో రూ. కోటి నాలుగు లక్షల అరవై నాలుగు వేల రూపాయలతో ఏర్పాటుచేసిన వ్యవసాయ రీజనల్ కోడింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రీజనల్ కోడింగ్ సెంటర్ ద్వారా పరీక్షలు చేయించుకుని నాణ్యమైన విత్తనాలను, పురుగు మందులు, ఎరువులను వ్యవసాయ పంటల సాగుకు వినియోగించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ గౌస్ బాషా, సిడిఎంఎస్ చైర్మన్ పి సుబ్రహ్మణ్యం నాయుడు, జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర మనోహర్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాన్విక.. సాంప్రదాయ ఆధునికతల అల్లిక

ప్రజాశక్తి - క్యాంపస్ : భారతీయ సాంప్రదాయ కళలను సంరక్షి స్తూ, సృజనాత్మకతతో కూడిన పారిశ్రామికతకు ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని బయోసైన్స్ అండ్ సెరికల్చర్, హోమ్ సైన్స్, విమెన్స్ స్టడీస్ విభాగాలకు చెందిన అధ్యాపకులు స్థాపించిన శాన్విక డివైన్ సిల్క్స్ అండ్ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.ఉమ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "కళలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్యార్థినులకు స్వయంఉపాధి అవకాశాలను సృష్టించుకునే ఆలోచన రేకెత్తించడానికి ఇలాంటి వినూత్న స్టార్టప్ లు మార్గదర్శకమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

కలపాడు భూములు పేదలకు పంచాలి : సిపిఎం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వెంకటగిరి మండల పరిధిలోని కలపాడు గ్రామ దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల పేద ప్రజలందరికీ కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంచాలని కోరుతూ సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సుమారు 110 మంది భూమిలేని నిరుపేదలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి సి.పి.యం పార్టీ వెంకటగిరి ఏరియా కన్వీనర్ వడ్డీపల్లి చెంగయ్య మాట్లాడుతూ కలపాడు గ్రామ పరిధి సర్వే నెంబర్ 1 లో 1441.30 ఎ సెంట్లు ప్రభుత్వ భూములున్నాయని రెవెన్యూ రికార్డుల ప్రకారం మేత పరంబోకుగాను, అడవి పరంబోకుగాను ఉన్నాయని తెలిపారు. కలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో భూమిలేని దళితులు, గిరిజనులు, ఇతర వెనకబడిన సామాజిక తరగతుల వారు 300 కుటుంబాలు వారు నివాసాలు ఉంటున్నారన్నారు. కూలి పని తప్ప వారి అందరికీ వేరే జీవనాధారం లేదని, గత పది సంవత్సరాలు ఈ భూమిలో చెట్లు, పుట్టా, కొట్టుకుని బతుకుతున్నారని తెలిపారు. పేదలు ఈ భూముల్లోకి వెళితే కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పలుకుబడి కలిగిన పెత్తందారులు జె.సి.బి.లు పెట్టి ఆక్రమణలు చేస్తున్నా వారి జోలికి మాత్రం ఎవరు వెళ్లడం లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఎంపిటీసీ భర్త శంకరయ్య, వారి అనుచరులు సుమారు 45 ఎకరాల దాకా ఆక్రమించేశారన్నారు. వీఆర్వో కబ్జాదారులకు అండగా ఉంటూ దళితులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. సెంటు భూమి కూడా లేని నిరుపేదలకు భూమి పంపిణీ చేయాలని, పెద్దలకు కొమ్ముకాస్తున్న వీఆర్వోపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సి.ఐ.టి.యు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య, ఏంబేటి చంద్రయ్య, చెంచు కృష్ణయ్య చెంచు రామయ్య, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

అల్యూమినియం వెలికితీత రంగం ఊపందుకుంది

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: అల్యూమినియం వెలికితీత పరిశ్రమ దక్షిణ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఈ రంగం భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అలెమై అధ్యక్షుడు జితేంద్ర చోప్రా పేర్కొన్నారు. అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (అలెమై) ఆధ్వర్యంలో హిందాల్కో, వేదాంత, గనుల మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన జ్ఞారడక్ మద్దతుతో, సెప్టెంబర్ 10 నుండి 13 వరకు న్యూఢిల్లీలో అలుమెక్స్ ఇండియా 2025 జరగనుందని తెలిపారు. 200 మందికి పైగా ఎగ్జిబిటర్లు, 12,000 మందికి పైగా సందర్శకులు హాజరుకానున్నారన్నారు. హిందాల్కోకు కుప్పంలో ఒక ప్లాంట్ ఉందని, దేశంలో ఎక్స్‌ట్రూషన్ ఉత్పత్తుల అతిపెద్ద ఎగుమతిదారు గ్లోబల్ అల్యూమినియం హైదరాబాద్‌లో మరొక ముఖ్యమైన సంస్థ అన్నారు. అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ సౌకర్యాలు నిర్మాణ, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి, రవాణా, ఎలక్ట్రానిక్స్, వినియోగదారుల వస్తువులు వంటి విభాగాలకు సేవలు అందిస్తున్నాయన్నారు. ముడి పదార్థాల ధరలలో హెచ్చుతగ్గులు, అధిక ఇంధన ఖర్చులు, కఠినమైన పర్యావరణ నిబంధనలు, ప్రపంచ మార్కెట్ల నుండి పోటీ, నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత, అధునాతన ఎక్స్‌ట్రూషన్ టెక్నాలజీల అవసరం కూడా ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ సవాళ్లను టెక్నాలజీ స్థానికీకరణ, పర్యావరణ అనుకూల వెలికితీత పద్ధతులు, ఎంఎస్ఎంఈ లకు ప్రభుత్వ మద్దతు, అభివృద్ధి చెందుతున్న ప్రపంచ మార్కెట్ ధోరణులపై సెషన్‌ల ద్వారా అలుమెక్స్ ఇండియా 2025 పరిష్కరించనుందని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరుపతిలో పెరుగుతున్న ఇన్‌స్టామార్ట్ విక్రయాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతిలో ఇన్ స్టామార్ట్ విక్రయాలు రోజురోజుకి పెరుగుతున్నాయని ఇన్‌స్టామార్ట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్, హరి కుమార్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మార్గదర్శక క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్ ఇన్‌స్టామార్ట్‌ను 2024 సెప్టెంబర్‌లో తిరుపతిలో ప్రారంభించామన్నారు. రోజువారీ నిత్యావసరాలు పాల ఉత్పత్తుల నుండి బొమ్మలు, ఎలక్ట్రానిక్స్ వరకు వస్తువులను ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో కేవలం10 నిమిషాల్లోనే డెలివరీ చేస్తూ వినియోగదారులను మన్నలను పొందిందన్నారు. తిరుపతి నడిబొడ్డున గత ఆరు నెలలుగా విక్రయాలలో అగ్రస్థానంలో నిలుస్తోందని, పాల ఉత్పత్తులు, ఫుల్ క్రీమ్ మిల్క్, పెరుగు, టోన్డ్ మిల్క్ జాబితాలో అగ్రస్థానంలో, దాని తర్వాత టమోటా, ఉల్లిపాయ, పచ్చి దోసకాయ వంటి కూరగాయలు విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. శీతల పానీయాలు ఏడాది పొడవునా డిమాండ్‌లో ఉంటాయన్నారు. తిరుపతిలోని కాలానుగుణ సంఘటనలు క్విక్ కామర్స్ ట్రెండ్‌లను తీర్చిదిద్దుతున్నాయి, పండుగలు, వర్షాకాలాలు, వివాహాలకు ముడిపడి ఉన్న డిమాండ్‌లో ప్రత్యేకమైన పెరుగుదలలు ఉన్నాయి. ప్రధాన స్థానిక వేడుకల సమయంలో, నివాసితులు మతపరమైన ఆచారాలకు కేంద్రమైన తాజా పండ్లు, కూరగాయలు, వంట సామాగ్రి, పూజా సామాగ్రి కోసం ఇన్‌స్టామార్ట్ వైపు మొగ్గు చూపుతారని తెలిపారు. స్నాక్స్, టీ, కాఫీ వంటి వేడి పానీయాల అందుబాటులో ఉన్నాయని, వినియోగదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లాలో భారత్ నెట్ అమలుపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఎంపీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించేందుకు కేంద్ర బడ్జెట్‌లో భారత్ నెట్ కార్యక్రమం రూపొందించారని ఎంపి గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గూర్చి సోమవారం పార్లమెంటులో ప్రశ్నించారు. భారత్ నెట్ అమలుకు కేంద్ర ప్రభుత్వం, టెలికమ్యూనికేషన్స్ శాఖ, విద్యా శాఖల మధ్య ఎలాంటి సమన్వయం ఉందో వివరాలు కోరారు. తిరుపతి జిల్లా తోపాటు రాష్ట్రంలో ఎన్ని పాఠశాలలకు భారత నెట్ ప్రాజెక్టు ద్వారా ఇంటర్నెట్ కనెక్టివిటీ కల్పించబడిందో వివరాలను కోరారు. గ్రామీణ ప్రాంతాలలో డిజిటల్ విద్యను ప్రోత్సహించడంలో బ్రాడ్‌బ్యాండ్ కీలక పాత్ర పోషిస్తోందని ఎంపి గురుమూర్తి పేర్కొన్నారు. ఈ సౌకర్యం ద్వారా గ్రామీణ పాఠశాలలు మాత్రమే కాదు, స్థానిక సమాజం మొత్తానికి ప్రయోజనం చేకూరుతుందని త్వరితగతిన అర్హత కలిగిన అన్ని పాఠశాలలో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎంపి డిమాండ్ చేశారు.

జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎస్.కె ఫాతిమా

ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడుకు చెందిన ఎస్. కే ఫాతిమా ఎస్వి ఆర్ట్స్ కళాశాలలో బిఏ ప్రథమ సంవత్సరం అభ్యసిస్తున్నారు. ఇటీవల బాపట్ల జిల్లా, చీరాలలో నిర్వహించిన ఏపీ స్టేట్ లెవెల్ జూనియర్ అథ్లెటిక్స్‌లో తిరుపతి జిల్లా తరపున పాల్గొని డిస్కస్ త్రోలో ప్రథమ బహుమతి, షాట్ పుట్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. గోవాలో సెప్టెంబర్ లో జరుగునున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఏపీ తరపున ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో పీ.డీ శివ కుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రోబోట్‌లు ఆమెను అభినందించారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): విదేశాల్లో ఉన్న తమ పిల్లలు పంపిన డబ్బులు, ఎన్నో ఏళ్లుగా చూసుకుంటున్న పొలాన్ని అమ్మి తిరుపతిలో నిర్మించుకుంటామని ఆశపడి స్థలాన్ని కొనుగోలు చేశామని, అయితే అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జా చేయడంతో సీఎంను కలిశానని అయినా కబ్జాదారులపై చర్యలు తీసుకోలేదని బాధితురాలు మునిరాజమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తిరుచానూరు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబర్ 250/2/పి1లో రాజారామ్(స్థల యజమాని)నుండి లీగల్ హైర్ పొందిన ఆయన చెల్లెలు మహానమ్మ, రాజేశ్వరి, పద్మావతి, పార్వతిల నుండి 2018 మార్చి నెల 22వ తేదీన 1546/2018 డాక్యుమెంటు ద్వారా 30 సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేశానన్నారు. అయితే ఇంటి పనులు మొదలు పెడదామని కొన్నేళ్లు ఆగడంతో, తిరుపతి రూరల్ పద్మావతిపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచి గణపతి నాయుడు, శ్రీనివాస ప్రసాద్ అలియాస్ జెబి, సుబ్రహ్మణ్యం రెడ్డి ఇప్పుడు కొత్తగా చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తులు నకిలీ భూ డాక్యుమెంట్లు సృష్టించి తమ స్థలంలో దౌర్జన్యంగా ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారని, దీనిపై పోలీసులను, జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అధికారులు పరిశీలించి న్యాయం చేయాలరని కోరారు.

అడ్డదారిలో నిర్మిస్తున్న కోళ్ల ఫారంపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - పెళ్లకూరు : పెళ్ల కూరు మండలం, చిల్లకూరు గ్రామ పంచాయితీలో నిర్మిస్తున్న కోళ్ల ఫారం విషయమై సోమవారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణ రెడ్డి అధ్యక్షతన టీడీపీ నాయకులు పెళ్ళకూరులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుచూ ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ సమీపంలో కోళ్ల ఫారమ్ నిర్మించడం దారుణమన్నారు. ఈ నిర్మాణానికి చెరువులో గ్రావిల్ రోడ్డు నిర్మించుకొని, 50 లక్షలు రూపాయలు విలువ చేసే మట్టిని అక్రమంగా తరలించారని ఆరోపించారు. ప్రభుత్వ శాఖ అనుమ తుల తీసుకోలేదని తెలిపారు. సర్వే నంబర్ 34-2 ,34-4 ఒక 1 ఎకరా70 సెంట్లు చెరువు భూమిని ఆక్రమించుకొని ఆ కట్టడంలో విలీనం చేసుకున్నార న్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేద న్నారు. కొందరు టీడీపీ నాయకులు గ్రావెల్ తరలిపంపు అడ్డుకున్నా, మరటా రాత్రిళ్లు పని మొదలెట్టారన్నారు. వైసీపి నాయకుల అండదండలతోనే ఈ అక్రమ కట్టడాలు, అక్రమ మట్టి తరలింపు జరుగుతుందన్నారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ విషయమై పెళ్లకూరు ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందజేస్తున్నామని తెలిపారు.

పర్యావరణ రక్షణకు జీవ ఇంధనం కీలకం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : జీవ ఇంధనాల వినియోగం పర్యావరణ పరిరక్షణకు ఎంతో ముఖ్యమని డాక్టర్ చంద్రమౌళి పేర్కొన్నారు. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం సందర్భంగా పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జీవ ఇంధన దినాన్ని సోమవారం కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ జీవ ఇంధనాన్ని వాడడం వల్ల బొగ్గు, పెట్రోల్, డీజిల్ మొదలైన రసాయనాల వాడకం తగ్గుతుందని, గాలి కాలుష్యం కూడా తగ్గడంతో పర్యావరణం పరిశుభ్రమవుతుందన్నారు. మొక్కలు, పంటల అవశేషాలు, జంతు వ్యర్థాల వంటి సహజ వనరుల నుండి ఉత్పత్తి చేసే ఇందనమే జీవఇంధనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు పోస్టర్ ప్రెసెంటేషన్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగ అధ్యక్షులు డాక్టర్ హరిబాబు, డాక్టర్ శంకర్‌రావు, డాక్టర్ విష్ణు ప్రియ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షపు నీటితో.. అంగన్వాడి వ్యథ

ప్రజాశక్తి- ఏర్పేడు : అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాలలో పిల్లలు, తల్లుల సంరక్షణలో పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ, టీకాలు వంటి సేవలందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనాలు పాతవి కావడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా, వీటిని మెరుగుపరచడానికి ప్రభుత్వాలు నిధులు కేటాయించినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఇందుకు నిదర్శనం, ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఏర్పేడు మండలం, రాజులపాలెం అంగన్వాడీ కేంద్రంలోకి వర్షపు నీరు చేరింది. 20 మంది చిన్నారులు ఈ అంగన్వాడీలో చదువుతున్నారు. ఒక్కసారిగా వర్షపు నీరు రావడంతో విద్యార్థుల పుస్తకాలు, ఆట వస్తువులు, పౌష్టికాహారం వంటివి పాడయ్యే అవకాశం ఉందని అంగన్వాడి టీచర్లు ఆందోళన చెందుతున్నారు.

ప్రాథమిక పాఠశాలకు ఇదే పరిస్థితి..

ఇటీవల ఎత్తు పెంచి సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టడంతో అంగన్వాడితో పాటు పక్కనే ఉన్న మండల ప్రాథమిక పాఠశాల కూడా వర్షపు నీరు తాకిడికి గురవుతున్న పరిస్థితి. ఇటీవలే ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణం కూడా కొంతమేరకు కూలిపోయింది.

దీంతో వర్షపు నీరు పల్లంగా ఉన్న అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి వచ్చి చేరింది.

కొత్త భవనం నిర్మించండి : సరస్వతి, రాజుల పాలెం

కొన్ని రోజుల క్రితమే అంగన్వాడి సమీపంలో పంచాయతీ రోడ్డుకు ఓ వ్యక్తి మట్టితోలి ఎత్తు పెంచారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు కూడా వేశారు. దీంతో అంగన్వాడి పూర్తిగా డౌన్ అయింది. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామంలోని నీరంతా అంగన్వాడి లోకి, స్కూలు ఆవరణలోకి వచ్చేసింది. సోమవారం ఉదయం పిల్లలను బడికి పంపేందుకు కొంతమేర నీటిని తీశాం. వానాకాలం మొదలైతే రోజూ ఇదే పరిస్థితి ఉంటుంది. పిల్లలను బడికి ఎలా పంపాలో తోచడంలేదు. అధికారులు స్పందించి కొత్త భవనాలను నిర్మించండి.

ప్రైవేట్ టౌన్ బస్సు సర్వీసు ఓనర్లకు నష్టం కలిగించొద్దు :సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ టౌన్ సర్వీసు బస్సు ఓనర్లకు నష్టం కలగకుండా చూడాలని సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో వినతిపత్రం సమర్పించారు. ప్రైవేట్ బస్సుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ ట్యాక్స్‌ల ద్వారా ఆదాయం సమకూరుతుందన్నారు. 1960 నుంచి తిరుపతి, తిరుచానూరు, శ్రీనివాస మంగాపురం, అలిపిరి ప్రాంతాలకు టౌన్‌సర్వీసులు నడుస్తున్నాయన్నారు. ఈ బస్సుల ఆధారంగా వందల కుటుంబాలు బతుకుతున్నాయన్నారు. శేషయ్య, శివప్రసాద్, వరదారెడ్డి, చెంగల్‌రాయులు, చొక్కరెడ్డి వినతిపత్రం సమర్పించారు.

టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

ప్రజాశక్తి -తిరుమల: బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ఎస్.ఎన్.వి.ఎల్. నరసింహ రాజు అనే భక్తుడు సోమవారం టిటిడి ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత ప్రతినిధి మోహన్ కుమార్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

మంత్రి నాదెండ్లకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కోడూరు పర్యటనకు రేణిగుంట విమానాశ్రయం కు సోమవారం ఉదయం చేరుకున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌కు జనసేన ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా, అన్నమయ్య జిల్లా జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ కోడూరులో మార్కెట్ ఛైర్మన్ ప్రమాణస్వీకారంలో పాల్గొనేందుకు వెళ్ళారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వెళ్ళారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు నరసింహాచ్చారి, నరేంద్ర, ఆదం సుధాకర్ రెడ్డి, జనసేన నాయకులు రాజా రెడ్డి, సుభాషిణి, బాబ్జీ, జానకి, సుధా తదితరులు పాల్గొన్నారు.

యువకులకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రోడ్డుపై ఫోటో షూట్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న యువకులను డ్రోన్ ద్వారా గుర్తించి, పోలీసులు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించారు. యస్వీయు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాతో పోలీసులు బీట్ నిర్వహించారు. తుమ్మలగుంట, తుమ్మలగుంట ఫ్లైవర్, వెటర్నరీ కాలనీ, తూడ స్టాఫ్ క్వార్టర్స్, ఎల్ ఎస్ నగర్ ప్రాంతాలలో బీట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో తుమ్మలగుంట ఫ్లైవర్ కింద ఏడుగురు యువకులు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ద్విచక్ర వాహనంపై ఫోటో షూట్ చేస్తున్న దృశ్యాలు డ్రోన్ కెమెరా కంట పడింది. పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ఏడుగురు యువకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కి పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోసారి ఇలాచేస్తే చర్యలు తప్పవని తల్లిదండ్రులను హెచ్చరించారు.

కలప టెండర్‌లో వివాదం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి దేవస్థానానికి చెందిన నీలగిరి తైలం చెట్ల టెండర్ ప్రక్రియలో సోమవారం వివాదం చోటుచేసుకుంది. చంద్రగిరి నుంచి నలుగురు వ్యక్తులు టెండర్ దాఖలు చేసేందుకు వచ్చారు. శ్రీకాళహస్తి నుంచి ఓ ఇద్దరు కూటమి నేతలు కూడా టెండర్లు వేశారు. శ్రీకాళహస్తి కూటమి నేతలకు టెండర్ ఖరారు కావడంతో చంద్రగిరి నుంచి వచ్చిన వ్యక్తులు గొడవకు దిగారు. ఏ ప్రాతిపదికన టెండర్ ఖరారు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆలయానికి లాభం వచ్చేలా టెండర్ దాఖలు చేసిన వారికి ఆమోదం తెలిపామని అధికారులు చెప్పడంతో వారు బయటకు వచ్చి పెద్ద ఎత్తున కేకలు వేశారు. పోలీసులు జోక్యం చేసుకోవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు. శ్రీకాళహస్తి మండలంలోని చుక్కలనిడిగల్లు గ్రామంలో శ్రీకాళహస్తి దేవస్థానానికి 42 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిలో నీలగిరి తైలం చెట్లను పెంచుతున్నారు. అవి కటింగ్‌కు రావడంతో దేవస్థానం తరపున టెండర్ పిలిచారు.

టిడిపి మండలాధ్యక్షుని కలిసిన ఇంగిలాల రామ్మోహన్

ప్రజాశక్తి -కోట : కోట మండలం టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డిని సిద్ధవరం పంచాయతీకి చెందిన టిడిపి యువ నాయకుడు ఇంగిలాల రామ్మోహన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోట మండలం తిన్నెలపూడి సొసైటీ ఛైర్మన్‌గా ఎన్నికైన పలగాటి భాస్కర్ రెడ్డి కోట పరిధిలోని సొసైటీ బ్యాంక్ వద్ద ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా పలగాటి భాస్కర్ రెడ్డిని సిద్ధవరం టిడిపి యువ నాయకుడు రామ్మోహన్ కలిసి రాధ కృష్ణుడు చిత్రపటాన్ని అందజేసి, శాలువా కప్పి పూలమాలతో అభినందనలు తెలియజేశారు. సిద్ధవరం టిడిపి యువ నాయకుడు ఇంగిలాల రామ్మోహన్ మాట్లాడుతూ టిడిపి పార్టీ మండల అధ్యక్షుడుగా ఉంటూ ప్రస్తుతం తిన్నెలపూడి సొసైటీ ఛైర్మన్‌గా ఎంపిక కావడం సంతోషదాయకంగా ఉన్నాన్నారు. రానున్న రోజుల్లో టిడిపిలో మరెన్నో పదవులు సాధించాలని తెలియజేశారు. అంతేకాకుండా టిడిపి బలోపేతానికి యువ నాయకులు ఆధ్వర్యంలో కష్టపడి పని చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పలగాటి భాస్కర్ రెడ్డి సిద్ధవరం టిడిపి యువ నాయకులు ఇంగిలాల రామ్మోహన్‌కు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పలువురు టిడిపి నాయకులు సిద్ధవరం పంచాయితీ టిడిపి యువ నాయకులు ఇంగిలాల రామ్మోహన్‌ను మీలాంటి యువ నాయకులు టిడిపిలో ఉండాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్, మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ దారా సురేష్, పలగాటి జితేందర్ రెడ్డి, మద్రి పోలయ్య, ఇంగిలాల రామయ్య, చల్లా సురేష్, యాకసిరి చిన్నయ్య, అక్బర్ బాష టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నేతన్నకు చేయూతనిద్దాం

ప్రజాశక్తి - క్యాంపస్ : చేనేత వస్త్రాలను ధరిద్దాం నేతన్నకు చేయూతనిద్దామని పలువురు ముఖ్య వక్తలు పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం డిపార్ట్మెంట్ ఆఫ్ బయో సైన్స్ అండ్ సెరికల్చర్ ఆధ్వర్యంలో వెంకటగిరి హ్యాండ్లూమ్ వీవ్స్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. వర్సిటీ ఉప కులపతి ఆచార్య ఉమ ముఖ్యఅతిథిగా పాల్గొని చేనేత రంగం ప్రాముఖ్యతను సంప్రదాయాన్ని కాపాడవలసిన అవసరం, చేనేత కార్మికుల ఉత్పత్తులను వినియోగించాల్సిన ఆవశ్యకతని గుర్తు చేశారు. ముఖ్యఅతిథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీరామదాసు గంగాధర్ , వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.రజని, వెంకటగిరిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ లెక్చరర్ గిరిధర్, తిరుపతి డిస్ట్రిక్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఆఫీసర్ రమేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్, టాటా ట్రస్ట్ మస్తాన్, పి.యం ఉషా కోఆర్డినేటర్ ప్రొ. వాణి, వర్క్ షాప్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సావిత్రి హ్యాండ్లూమ్ దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగా చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు సంతకబీర్, ఇతర జాతీయ అవార్డులు అందుకున్న వెంకటగిరికి చెందిన అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుజాత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలో సోమవారం టౌన్ క్లబ్ ఎన్‌టీఆర్ విగ్రహం ముందు విద్యార్థుల ప్రజాస్వామ్యాన్ని అడ్డుకునే ఉత్తర్వులు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్.ఎస్.యూ.ఐ, పిడిఎస్ఓ, ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా శాఖ మంత్రి దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఎన్.ఎస్.యూ.ఐ, రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, పిడిఎస్ఓ స్రవంతిలు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేటి విద్యా శాఖ మంత్రి గారు యువగళంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని మనం అందరం కలిసి రాక్షస ప్రభుత్వాన్ని ఓడిద్దాం అన్నారని, నేడు అధికారం లో వచ్చిన వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరం చూపకపోగా ప్రభుత్వ విద్యా సంస్థల లో సమస్యలు పై, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల లో ఫీజులు దోపిడీ పై పోరాడుతున్న వామపక్ష, ప్రజాతంత్ర విద్యార్థి సంఘాలను విద్యాలయంలో వెళ్లకుండా అడ్డుకట్ట వేసే ఉత్తర్వులు ఇవ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. నిరసన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై పోలీస్‌లు దాడి చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే ఉత్తర్వులు రద్దు చేయాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, వినోద్, అశోక్, ఏఐఎస్ ఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, విష్ణు, వినయ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి శివబాలాజీ,కుమార్, నల్సా రాష్ట్ర అధ్యక్షులు సుందర్, నాయకులు శివ, మల్లి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

గాడి తప్పిన పాలన

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలంలో ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ పర్యటనలో భాగంగా వాకాడు మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో పాలన గాడి తప్పిందని, రౌడీ రాజ్యంగా తయారైందని, ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ గంజాయి ముఠాను ప్రోత్సహిస్తున్నారని, రౌడీలు, హంతకులు, భూ భకాసురులు, పుట్టినరోజు వేడుకల్లో పాల్గొంటున్నారని, ఈ విధంగా ఎమ్మెల్యే వ్యవహరించడం వారి కార్యకలాపాలను ప్రోత్సహించినట్లు అవుతుందని, బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని వారి వద్ద మామూళ్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పులివెందులలో పోలింగ్ బూత్‌ను మార్చడం విచారకరమని, ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందన్నారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడవలూరు దామోదర్ రెడ్డి, కల్లూరు సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, తూపిలి సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వైసీపీ నాయకులు మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వాకాటి రవి, తదితరులు పాల్గొన్నారు.

పచ్చి రొట్ట విత్తనాలు అందజేత

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని కోట రైతు సేవా కేంద్రంలో సోమవారం పచ్చిరొట్టు విత్తనాలు 50% రాయితీపై బయోమెట్రిక్ విధానం ద్వారా రైతులకు అందజేశారు. రైతు సేవా కేంద్రంలో పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తీసుకువచ్చి విత్తనాలను పొందవచ్చునని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే.జలీల్ అహ్మద్, కోట ఎంపీటీసీ షేక్ శంషుద్దీన్, దారా సురేష్, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఆర్గానిక్ కూరగాయలు

ప్రజాశక్తి - వాకాడు:మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారి సౌజన్యంతో నిడుగుర్తి సచివాలయానికి సంబంధించిన రైతులు ఆర్గానిక్ కూరగాయలను ప్రతి సోమవారం కార్యాలయ భవన ఆవరణంలో ప్రజలకి అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు. ఆర్గానిక్ కూరగాయలను పండించి అందరికీ అందుబాటులో తెచ్చిన నిడిగుర్తి సచివాలయ రైతులను ఎంపీడీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ దీప పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటా

ప్రజాశక్తి చిట్టమూరు:పేదల వల్లే గెలిచా..పేదలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం చిట్టమూరు మండల సహకార సంఘం కార్యాలయంలో బహిరంగ సభ నిర్వహించారు. ఎమ్మెల్యే సమక్షంలో మండల టిడిపి కన్వీనర్ గణపతి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో పీఏసీఎస్ ఛైర్మన్గా గుండు బోయిన కస్తూరయ్యను డైరెక్టర్లుగా నర్రవాడ మోహన్, కంటేపల్లి వెంకటరమణయ్యను నియమిస్తూ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పరసా వెంకటరత్నం విచ్చేశారు. పేదలకు, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే వ్యక్తిగా గుర్తించి గుండుబోయిన కస్తూరయ్యను నియమిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి -కోట : కోట ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో స్త్రీ శక్తి భవన్ ఆవరణలోని కోట సచివాలయం-3 లో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని ఇంచార్జి ఎంపిడిఓ ఏకొల్లు వేణు సోమవారం ప్రారంభించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ ఆధార్ కేంద్రంలో గిరిజనులకు పూర్తి స్థాయిలో ఆధార్ నమోదు చేసి వారికి ఆధార్ కార్డులు అందించడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు గిరిజనులు జనన ధ్రువీకరణ పత్రాలు లేక ఆధార్ పొందలేకున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. తహశీల్దార్ పరిశీలించి ధ్రువీకరించి ఇచ్చిన ధ్రువపత్రంతో ఆధార్ నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, కోట బిట్-1 ఎంపీటీసీ దారా సురేష్, కోట బిట్-3 ఎంపీటీసీ షంషుద్దీన్, వెంకన్నపాలెం గ్రామ సర్పంచ్ కోకర్ల మధుయాదవ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికమని శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పోలీసులు రాహుల్ గాంధీని అరెస్టు చేయడంపై సోమవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. బీజేపీ, ఈసీ ఓట్ల గోల్ మాల్ పై రాహుల్ పోరాటాన్ని ఓర్వలేక అక్రమ అరెస్టు చేశారని మండిపడ్డారు.

పంటలపై ఒంటరి ఏనుగు దాడి

- 25 రోజులుగా అడవిలో తిష్ట
- భయాందోళనలో గ్రామస్తులు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలంలోని పేటూరు పంచాయతీ బోనమంద గ్రామసమీపంలోని అటవీ ప్రాంతంలో ఒంటరి ఏనుగు 25 రోజులుగా తిష్ట వేసింది. పగటిపూట అడవుల్లో ఉంటూ రాత్రివేళ పంట పొలాలపై దాడులు చేస్తూ గ్రామ సమీపానికి వచ్చి పక్కనే ఉన్న చెరువులో నీరు తాగి ఘీంకారాలు చేస్తూ అటు రైతులను ఇటు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. గ్రామస్తులు మాట్లాడుతూ అటవీ ప్రాంత సమీపంలో తమ గ్రామం ఉండటం వలన నిత్యం ఏనుగులు, ఇతర క్రూర జంతువుల భారి నుండి తమను తాము రక్షించుకోవడం జరుగుతోందని, టమాటా, వరి, ఇతర పంటలతోపాటు మామిడి తోటలు కూడా ఏనుగులు ధ్వంసం చేయడం వలన ఆర్థికంగా నష్టపోవడం జరుగుతోందని తెలిపారు. గత కొన్ని నెలలుగా ఏనుగుల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గురించి పట్టించుకుని ఏనుగుల సమస్య లేకుండా చూడాలని కోరుతున్నారు.

గ్రామ సమీపంలోని అడవిల్లో సంచరిస్తున్న ఒంటరి ఏనుగు

రగ్బీ క్రీడాకారిణి అక్షయకు అభినందనల వెల్లువ

రగ్బీ క్రీడాకారిణి అక్షయ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరుకు చెందిన రగ్బీ క్రీడాకారిణి అక్షయకి ఎమ్మెల్యే ఎన్.అమరనాథ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. బీహార్ వేదికగా ఈనెల 9,10 తేదీలలో జరిగిన ఏషియా రగ్బీ ఎమిరేట్స్ అండర్–20 ఛాంపియన్‌షిప్‌లో చిత్తూరు జిల్లా పలమనేరు శ్రీనగర్ కాలనీకి చెందిన నర్రా సురేష్, శ్రీదేవిల కుమార్తె అక్షయ రగ్బీ క్రీడాకారిణి భారత జట్టు తరపున ఆడి కాంస్య పతకం సాధించిందని, ఇది ఎంతో గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. పట్టుదల, కఠోర శిక్షణ, ప్రతిభకు నిదర్శనంగా నిలిచిన అక్షయ నేటి యువతరానికి ఆదర్శమని, భవిష్యత్తులో మరింత అత్యుత్తమంగా రాణించి ఈప్రాంతానికి పేరును తీసుకురావాలని కోరుతున్నట్లు తెలిపారు. అక్షయను ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు: తహశీల్దార్

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: జిల్లా కలెక్టర్ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం నుంచి వస్తున్న సూచనలను, సమస్యల పరిష్కారంపై తహశీల్దార్ లోకనాథపిళ్లై రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఏపీ సేవ, మీసేవ, వెబ్ ల్యాండ్‌లపై దరఖాస్తు చేసుకున్న వారికి గడువు తేదీ లోపు సమస్య పరిష్కరించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీటీ త్యాగరాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీల్లోని సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని తహసిల్దార్ లోకనాథ పిళ్లై అన్నారు. ఈకార్యక్రమంలో పొజిషన్ సర్టిఫికెట్ 2, బర్త్ సర్టిఫికెట్ 1, డెత్ సర్టిఫికెట్ 1, మ్యూటేషన్ 1, రేషన్ కార్డ్ 2 , ఆధార్ అప్డేట్స్ 1, దారి సమస్యలపై 1 మొత్తం 9 అర్జీలు అందినట్లు తెలిపారు. ఇందులో 4 సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కాగ మిగిలినవి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.

రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న తహశీల్దార్ లోకనాథ పిళ్లై

నులిపురుగులను నులిమేద్దాం..

నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

ప్రజాశక్తి -సోమల: ఈనెల 12వ తేదీ మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 23 అంగన్వాడీ కేంద్రాలలో, 25 ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్టు వైద్యాధికారులు జయసింహ, ప్రదీప్ కుమార్ రెడ్డి తెలిపారు. కడుపులో నులిపురుగులు ఉండడం వల్ల పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసం, శారీరక, మానసిక ఎరుగుదల లోపాలు ఉంటాయని తెలిపారు. సిహెచ్ఓ అమర్నాథ్, వైద్య బృందం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నులిపురుగు నిర్మూలన దినోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వెదురుకుప్పం: మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పురుషోత్తం, మెడికల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గోడ పత్రికలు, కరపత్రాలు విడుదల చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కాలేజీల్లోని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. ఎంఈవో దామోదరం, సిహెచ్ఓ మధుసూధన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శకుంతల, ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు మోహన్ మురళి, ఈశ్వరీ, ఎంఎల్‌హెచ్‌పిలు హిమసాగరి, రజని పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: నులిపురుగులు నివారణకు ఆల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా మింగాలని డాక్టర్లు ప్రవీణ్ మౌనిక పేర్కొన్నారు. మండలంలోని తూగుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పలువురు వైద్యసిబ్బందికి డాక్టర్లు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం వాల్‌పోస్టర్‌ను డాక్టర్లు ప్రవీణ్, మౌనిక, హెల్త్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి ఆవిష్కరించారు.


వెదురుకుప్పంలో..

గంగాధర నెల్లూరులో..

మొరార్జీ యాదవ్‌కు ఘన సత్కారం

మొరార్జీ యాదవ్‌ను శుభాకాంక్షలుతు తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి- యాదమరి: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మొరార్జీ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు పూలమాల, శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అలాగే పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మొరార్జీయాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా టిడిపి కార్యదర్శి హిమగిరి చిట్టి, జిల్లా అధికార ప్రతినిధి అమరనాథ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి రబ్బి, వాణిజ్య విభాగం కార్యదర్శి విజయంద్ర యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సతీష్, గోపి గౌడ్, ధరణి, గుణశేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం

ఉపాధి హామీ పనులను తనిఖీ చేస్తున్న కేంద్రబృందం

ప్రజాశక్తి- సోమల (సదుం): సదుం మండలంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను జాతీయస్థాయి పరిరక్షక బృందం పరిశోధన అధికారులు సోమవారం తిమ్మానాయునిపల్లి పంచాయతీ పరిధిలో పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. డ్వామా అడిషనల్ పీడీ సునీల్ కుమార్ సమన్వయంతో కేంద్ర బృందం డాక్టర్ మణికంఠన్, డాక్టర్ ప్రశాంత్ కుమార్, ఉపాధి హామీ పనులను, పింఛన్లను, స్వయం సహాయక సంఘాలను, పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన ఇండ్లను పరిశీలించారు. ఏపీడీ శ్రీనివాసులు, ఎంపీడీవో హరిబాబు, ఏపీవో శ్రీనివాసులు, జేఈ రాకేష్, టెక్నికల్ అసిస్టెంట్ సుందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

ప్రజాశక్తి- సోమల (సదుం): సదుం మండలం బూరగమంద పంచాయతీలో వైసిపి నాయకులు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో విఫలమైందని, పేద ప్రజలకు లబ్ధి చేకూర్చే ఏ కార్యక్రమాన్ని ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, ప్రభుత్వ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. జడ్పిటిసి సోమశేఖర్‌రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, పాల్గొన్నారు. అలాగే సోమల మండలలోని కందూరు, తమ్మి నాయునిపల్లి, వల్లిగట్ల పంచాయతీలలో వైసిపి నాయకులు ప్రజల చేత క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వారి అభిప్రాయాలను ఆన్లైన్ చేశారు. ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

138 మంది విద్యార్థులకు భోజనం

ప్రజాశక్తి- కార్వేటినగరం: పాఠశాలల్లో విద్యార్థులకు శుభదిన్ పేరిట పతి రోజు స్నాక్స్, పండ్లు అందిస్తూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని డీఎం పురం ఉన్నత పాఠశాల హెచ్ఎం నాధమునిరెడ్డి అన్నారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు సరస్వతి, పూర్వ విద్యార్థి శేషరాజు 138 మంది విద్యార్థులకు శుభదిన్ పేరిట భోజనంలో స్వీట్, అరటి పండు అందించారు. హెచ్ఎం మాట్లాడుతూ ఈపాఠశాలలో విద్యనభ్యసించి సింగపూర్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న పూర్వ విద్యార్థి శేషరాజు గత ఏడాది నుంచి విద్యార్థులకు ప్రతి రోజు స్నాక్స్, పండ్లు అందిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు మాలతి, కల్పైవాణి, సుమతి, కిషోర్ కుమార్, బొజ్జా రాము, హరి, డిల్లీబాబు, రాములు, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం

ప్రజాశక్తి- పుంగనూరు: ఎన్‌సిసి విద్యార్థులకు సి,బి సర్టిఫికెట్లను అందజేసినట్లు శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. డిగ్రీ కళాశాల ఆవరణంలో సోమవారం ఎన్‌సిసి విద్యార్థులకు 35(ఏ) బెటాలియన్, చిత్తూరు యూనిట్ నుండి సిబ్బంది కలసి సర్టిఫికెట్లను అందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలోని 25 మంది విద్యార్థులకు సి, బి సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. సర్టిఫికెట్ పొందిన వారికి ప్రతి పోటీపరీక్షలలో 15 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో ఎన్సిసి సర్టిఫికెట్లకు రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ కే.సోమరాజు పాల్గొన్నారు.

నేషనల్ హైవే రోడ్డులో గుంతలు

ప్రజాశక్తి - రొంపిచర్ల: మదనపల్లి– తిరుపతి జాతీయ రహదారిలోని రొంపిచర్ల మండలం బండగిందపల్లి వద్ద హైవే రోడ్డులో పలు చోట్ల గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. హైవేలో గత రెండు నెలలుగా పూర్తిస్థాయిలో వాహనాలు తిరుగుతున్నాయి. అలాగే నేషనల్ హైవే రోడ్డు రంగంపేట వరకు పూర్తిస్థాయి పనులు జరగలేదు. హైవేలో అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనదారులు గుంతలో పడి అదుపుతప్పి కింద పడే ప్రమాదముందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకుని హైవేలో పడిన గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిని శివరత్నమ్మ సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, సిబ్బంది హాజరు విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని, సోమవారం నిర్వహించిన పరీక్షలను పరిశీలించి సూచనలు సలహాలు అందజేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా వండి పెట్టాలని నిర్వాహకులకు ఆదేశించారు. ప్రధానోపాధ్యాయురాలు పిఆర్.శ్రీదేవి, సిబ్బంది ఉమ పాల్గొన్నారు.

అరుణమ్మ మృతికి నివాళి

ప్రజాశక్తి- యాదమరి: టిటిడి పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ తల్లి అరుణమ్మ మృతి పట్ల పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ విచారం వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళీమోహన్ తిరుపతి ఖాదీకాలనీలోని భానుప్రకాష్ నివాసానికి చేరుకుని అరుణమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం భానుప్రకాష్‌ని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు.

పంట మునిగిపోతుంది..

తహశీల్దార్ ముందు ఆవేదన వ్యక్తం చేసిన రైతు

ప్రజాశక్తి- పూతలపట్టు: చేతికి వచ్చిన వేరుశనగ పంట కళ్ల ముందే కుళ్ళిపోతోందని, చెరువు నిండడంతో నీరు పంట పొలాలపైకి వచ్చి పంట పూర్తిగా దెబ్బతింటుందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామానికి చెందిన రైతు సంపత్ నాయుడు కుళ్లిపోతున్న వేరుశనగ పంటను తహశీల్దార్‌కు చూపించి ఆదుకోవాలని కోరారు. చెరువు నుంచి పంటలపైకి వచ్చే నీటిని సప్లై ఛానల్ ద్వారా చెరువుకు వచ్చే నీటిని మళ్లించడతో పంటను కాపాడుకోవచ్చు అని, సుమారు ఒకటిన్నర ఎకరాలో వేరుశనగ పంట ఉందని, మరో 15 రోజుల్లో పంట చేతికి వచ్చే అవకాశం ఉన్నందున తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ రమేష్ బాబు ఇరిగేషన్ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వేరుశనగ పంటను తహశీల్దార్‌కు చూపుతున్న రైతు

అప్పుల బాధ తాళలేక వ్యక్తి మృతి

ప్రజాశక్తి- యాదమరి: అప్పుల బాధలు తట్టుకోలేక యాదమరి మండలం గొందివాండ్ల ఊరు గ్రామానికి చెందిన కళ్యాణ్ కుమార్ (24) ఉరివేసుకొని చనిపోయిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. యాదమరి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తెల్లరాళ్లపల్లి పంచాయతీ గొందివాండ్ల ఊరు గ్రామ సమీపంలోని రంగనాయక పురం గ్రామానికి చెందిన వన్నెకుల క్షత్రియ గోవిందరాజులు కుమారుడు కళ్యాణ్ కుమార్ సుమారు రూ.8లక్షలు అప్పులు చేశాడు. తీర్చమని అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడి చేయడంతో అప్పుల బాధలు తట్టుకోలేక పోలం నుంచి ఇంటికి వద్దకు వచ్చినాడు. సాయంత్రం ఇంటి దాలముదరంకి చీరతో ఉరివేసుకుని మరణించాడు. కుటుంబ సభ్యులు చూసి అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందించారు. మృతుడికి వివాహం జరిగింది, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శ్మశానానికి దారి కల్పించాలని వినతి

ప్రజాశక్తి- విజయపురం: శ్మశానానికి దారి లేకుండా అడ్డుకున్నారని, గ్రామంలో ఎవరైనా చనిపోతే తీసుకెళ్లడానికి కూడా దారి లేదని తమ సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్ కిరణ్‌కి దళితులు వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలోని విజయపురం ఆదిఆంధ్రవాడ గ్రామానికి చెందిన గ్రామస్తులు మాట్లాడుతూ తమ తాతల కాలం నాటి నుంచి బాట దారిని పక్కనున్న పొలాల రైతులు రాజకీయ నాయకుల అండదండలతో బాటి దారిని ఆక్రమించుకున్నారని, గ్రామస్తులందరికీ అన్ని అవసరాలకు అదే బాట దారి ఉందని తెలిపారు. అధికారులు స్పందించి చేతి పంపు కొళాయి, శ్మశానం, బాట దారి సర్వే చేసి తమకు న్యాయాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ బుధవారం శ్మశాన స్థలాన్ని సర్వే చేసి హద్దులకు రాళ్లు నాటి అప్పగిస్తామని తెలిపారు.

ప్రశ్నించాడని మెకానిక్‌పై దాడి

పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన యూనియన్ నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు: స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో బైక్ మెకానిక్స్ యూనియన్ సభ్యులు సిఐ నరసింహారాజుకి మెకానిక్‌పై ఆటోమొబైల్స్ యజమాని దాడి చేశారని ఫిర్యాదు చేశారు. దాడిలో గాయపడిన బాధితుడు మీడియాతో మాట్లాడారు. ఆటోమొబైల్స్ వద్ద బైక్ మెకానిక్స్‌ని పెట్టుకుని వినియోగదారులను అక్కడే నామమాత్రపు చార్జీలతో రిపేర్లు చేయిస్తున్నందుకు యూనియన్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసిందని, బైక్ మెకానిక్స్ వద్దే వినియోగదారులు రిపేర్లు చేసుకోవాలని, ఆటోమొబైల్స్‌లో స్పేర్‌పార్ట్స్ మాత్రమే అమ్మాలని తీర్మానం చేసుకొని ఉన్నామని దీనిని ఉల్లంఘిస్తూ ఆటోమొబైల్ యజమాని ఎప్పటికప్పుడు వినియోగదారులను మధ్యపెట్టి వేరే చోటికి తరలించి రిపేర్లు చేస్తున్నారని దీనిని ప్రశ్నించినందుకు మెకానిక్స్‌పై దాడి చేశారని తెలిపారు. ఈఘటనపై సిఐ నరసింహారాజుకి ఫిర్యాదు చేయగా ఆయన విచారించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నగరంలో స్వచ్ఛతా ర్యాలీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భారత స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నగరపాలక పరిధిలోని ప్రధాన కూడళ్లలో హర్ ఘర్ తిరంగా.. హర్ ఘర్ స్వచ్ఛతా.. ర్యాలీలు నిర్వహించారు. ఎంహెచ్‌ఓ డాక్టర్ పి.లోకేష్ ఆధ్వర్యంలో ప్రజారోగ్య విభాగం పారిశుద్ధ్య కార్మికులు, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఎంహెచ్‌ఓ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛతా కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచడం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలన్నారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అపోలో మెడికల్ కళాశాల్‌లో డ్రగ్స్ వాడకం, సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత దేశ భవిష్యత్తు అని డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వలన దారి తప్పకుండా కాపాడటమే మా లక్ష్యమని సిఐ మహేశ్వర్ తెలిపారు.

చదువు కొనసాగిద్దాం.. బంగారు భవితను నిర్మించుకుందాం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డీఈఓ, జడ్పీ సీఈఓ, పీడీ డీఆర్‌డిఏ, పీడీ డ్వామా, ఐసిడిఎస్ పీడీ, ఎపిసి ఎస్‌ఎస్‌ఎ, సంబంధిత అధికారులతో దూర విద్యా విధానంపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణులైన వారితో పాటు పాఠశాలల్లో పూర్తి చేసి వివిధ కారణాల వలన ఇంటర్మీడియట్ చదవలేక పోయిన వారికి, కళాశాల చదువు మానివేసిన వారికి, ఇంటర్ ఫెయిల్ అయిన వారి కొరకు సార్వత్రిక విద్యావిధానంలో ఇంటర్మీడియట్ కోర్సు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈకోర్సును 2010–11 లో ప్రారంభించడం జరిగిందన్నారు. 10వ తరగతి పూర్తి చేసి, ఆగస్టు 31, 2025 నాటికి 15 సంవత్సరాలు నిండిన వారందరికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉందని, ఇంటర్మీడియట్ కోర్సుకు గుర్తింపు పొందిన ఏదైనా పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, గరిష్ట వయో పరిమితి లేదని తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతపై నిరంతర విద్యను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అప్పట్లో చదువుకోకుండా ఉంటే ఇప్పుడు చదువుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. సెలవు దినంలలో పాఠశాలను నడపడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దూర విద్యావిధానంపై పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఇఓ వరలక్ష్మి, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, పీడీ డిఆర్డిఏ శ్రీదేవి, పీడీ ఐసిడిఎస్ వెంకటేశ్వరి, పీడీ డ్వామా రవికుమార్, ఏపిసి ఎస్ఎస్ఏ వెంకటరమణ పాల్గొన్నారు.

అక్షరాసత్యత పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్

తహశీల్దార్ సుధాకర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- తవణంపల్లి: రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తానని చిత్తూరు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తవణంపల్లి తహశీల్దార్ సుధాకర్ తెలిపారు. చిత్తూరు రెవెన్యూ భవన్‌లో జరిగిన రెవెన్యూ అసోసియేషన్ ఎన్నికలలో ఆయన రెండవసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తవణంపల్లి తహశీల్దార్ కార్యాలయంలోని ఉద్యోగులు ఆయన్ను సోమవారం ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ ఏకతాటిగా నిలిచి ఐక్యతను చాటారని, వచ్చే నెలలో రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురంలో క్రీడాపోటీలు జరగనున్నదని ఇందులో చిత్తూరు జిల్లా జిల్లా పేరు నిలపడానికి రెవెన్యూ ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తిని నింపి మరిన్ని పథకాలను కైవసం చేసుకుంటామని వివరించారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

గర్భిణులకు ఉచితంగా పౌష్టికాహారం అందిస్తున్న నాగరాజు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ విజయచంద్ర, సిబ్బంది వైద్యపరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులకు వివిధ చికిత్సలు నిర్వహించారు. అనంతరం మహతి ఫౌండేషన్ ఛైర్మన్ ఎన్ఆర్ఐ.నాగరాజు, ఆయన సతీమణి అమృత గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించారు. వారు మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ప్రతినెలా వైద్యపరీక్షలతోపాటు వైద్యుల సలహాలు పాటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసుకోవాలని సూచించారు. నాగరాజు చెల్లెలు శాంతమ్మ, ఫౌండేషన్ సహాయక మేనేజర్ శ్రీనివాసులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు పుంగనూరు విద్యార్థులు

ప్రజాశక్తి- పుంగనూరు: 5వ ఆంధ్రప్రదేశ్ కరాటే చాంపియన్‌షిప్ -2025, జాతీయస్థాయి పోటీలు పాల్గొనడానికి నిర్వహించిన పోటీలలో అత్యధికంగా పుంగనూరు విద్యార్థులు మెడల్స్ సాధించినట్లు మహేష్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ మహేష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను తిరుపతిలోని శ్రీ గంధంనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్‌లో ఆదివారం నిర్వహించినట్లు చెప్పారు. జాతీయ స్థాయి పోటీలకు పుంగనూరు పట్టణానికి చెందిన మహేష్ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు పాల్గొని కట్ట, కుమ్మితే విభాగంలో బంగారు, వెండి, కంచు మెడల్స్ సాధించారని తెలిపారు. ఈ పోటీలలో మెడల్ సాధించిన విద్యార్థులు వై.కిరణ్ కుమార్, కె పవిత్ర, జి.హరి, షేక్ జుహా ఫాతిమా, సుదీప్, షేక్ జోయ, సాయివిష్ణు, జ్ఞాన వికాస్, తోషిష్ కృష్ణ జాతీయ కరాటే పోటీలకు ఎన్నికైనట్లు తెలిపారు. వీరు హర్యానాలో జరిగే ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్–2025లో పాల్గొనడానికి అర్హత పొందారు అన్నారు. వీరిని కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ కోల ప్రతాప్ అభినందించారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన పుంగనూరు విద్యార్థులు

ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ముప్పు

ప్రజాశక్తి- పుంగనూరు: ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ముని వెంకటప్ప అన్నారు. పట్టణంలో పలు దుకాణంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తున్నాయని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని చెప్పారు. పట్టణంలోని చిల్లర దుకాణాలు, స్వీట్ స్టాల్, కూల్ డ్రింక్ షాప్, తదితర ప్రాంతాలలో తనిఖీలు చేసి ప్లాస్టిక్ వాడుతున్న వారిపై రూ.2200లు అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు.

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మనిషి మనుగడకు నేత్రాలే ఆధారమని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో చెన్నై శంకర్ నేత్రాలయ మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించి డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో పలువురికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎంఈవో నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో కంటి సమస్యలున్న 40 మందికి పరీక్షలు చేసి 20 మందిని కంటి ఆపరేషన్లు చెన్నై శంకర్ నేత్రాలయ వైద్యశాలకు తరలించి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు.

ద్విచక్రవాహనాల బహిరంగ వేలం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన రెండు ద్విచక్రవాహనాలను చిత్తూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు పంజాణి పోలీసు స్టేషన్ ఆవరణంలో ఈనెల 13 తేదీ ఉదయం 11.30 గంటలకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేయనున్నట్లు ఎస్సై ధనంజయ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ద్విచక్రవాహనాలు కొనుక్కోదలచిన వారు తగిన రుసుం చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

మరుదు పాండ్యులు విగ్రహ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక గంగినేని చెరువు వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య పోరాటవీరులు మరుదు సోదరుల విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు మొదలియార్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ బుల్లెట్ సురేష్ తెలిపారు. సోమవారం స్థానిక కయినుకట్టు వీధిలోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1801 అక్టోబర్ 24న తిరుపత్తూర్ నెలపై జరిగిన భారత స్వాతంత్ర్య పోరాటంలో తిరుపత్తూర్ హత్యాకాండలో మరుదు సోదరులను బ్రిటిష్ సైన్యం హత్య చేసిందని తెలిపారు. నాటి స్వాతంత్ర్య పోరాటంలో వీర మరణం పొందిన మరుదు సోదరుల విగ్రహాలను చిత్తూరులో ఏర్పాటు చేశామన్నారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపి మిథున్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లు తెలిపారు.

ప్రధానిని కలిసిన కూటమి ఎంపీల బృందం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో సోమవారం ప్రధాని నరేంద్ర మోడీని కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర కూటమి ఎంపీల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. రాష్ట్రానికి అత్యధిక నిధులు కేటాయించి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేసింది.

జిల్లా వ్యాప్తంగా డ్రోన్ నిఘా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా అంతటా నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించి, సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్నారు చిత్తూరు జిల్లా పోలీసులు. జిల్లా వ్యాప్తంగా డ్రోన్ నిఘా ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం డ్రోన్ నిఘా సందర్భంగా, టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాంబయ్యకండ్రిగలో బహిరంగంగా మద్యం తాగుతున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను కాపాడడంలో భాగంగా చిత్తూరు పోలీసులు ఆధునిక డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, బహిరంగ ప్రదేశాలు వంటి నేరాలకు అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, గంజాయి వినియోగం, పేకాట, చైన్ స్నాచింగ్, దొంగతనాలు, ఈవ్ టీజింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి పెట్టి వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. నేర నియంత్రణలో భాగంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై 24 గంటల పర్యవేక్షణ జరుగుతో ఎవరైనా చట్ట వ్యతిరేక, క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

పిజిఆర్ఎస్‌కు 186 వినతులు

వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలి : కలెక్టర్

ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- రొంపిచెర్ల: ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన వినుతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా పులిచెర్ల, రొంపిచర్ల మండలాల ప్రజల నుండి 186 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పడాల్, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, పుంగనూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రెండు మండలాలలో సుమారు 186 వినతులు స్వీకరించడం జరిగిందని, ముఖ్యంగా రెవెన్యూ, రీసర్వ్, ఆర్ఓఆర్, మ్యూటేషన్, భూసమస్యలు, భూతగాదాలు, సరిహద్దు, వెబ్ ల్యాండ్‌పై, గ్రామ కంఠం సంబంధించి రెవెన్యూ సమస్యలు, రోడ్ల నిర్మాణాలు, పెన్షన్ తదితరాలపై అర్జీలు అందాయని తెలిపారు. ప్రజాసమస్యలు పరిష్కార వేదిక ద్వారా అందుతున్న అర్జీలకు మండల స్థాయిలోనే సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపాలని, ఆ దిశగా విఆర్ఓలు, విల్లేజ్ సర్వేయర్‌లు పని చేయాలన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి అందిన అర్జీలలను సచివాలయం వారీగా శాఖల వారీగా విభజించి పంపడం జరుగుతుందని, అర్జీదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఒక నెల లోపు పరిష్కరించాలని అన్నారు. ఆర్జీల పరిష్కారానికి సంబంధించి ఆడిట్ జరుగుతుందని, అర్జీలు రీ ఓపెనింగ్‌కు తావు లేకుండా చూడాలన్నారు. నెలరోజుల తర్వాత వచ్చిన వినతులను పరిష్కరించరా లేదా ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ సిబ్బందిపై కఠినమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తంగా 186 అర్జీలు అందగా ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 146, డిఆర్‌డిఏ 12, సివిల్ సప్లై 5, ఆధార్ సంబంధించి 4, భూ నష్టపరిహారం 4, గ్రామ,వార్డు సచివాలయం 2, ఇరిగేషన్ 2, శ్మశాన వాటికలు 2, డీకేటీ పట్టా 1, విద్యుత్ 1, ఉద్యానవన శాఖ 1, జిల్లా వైద్యశాఖ 2, క్యాస్ట్ వెరిఫికేషన్ 1, ఆర్డబ్ల్యూఎస్ 1, హౌసింగ్ 1, ఆర్ అండ్ బి 1 ఉన్నాయి.

అనంతరం 2024-25 విద్య సంవత్సరానికి గాను పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు పి.రమ్యకుమొదటి బహుమతి రూ.5వేలు, ఆర్.రక్షిత రెండవ బహుమతి రూ.3వేలు, రెడ్డి శ్రావణి మూడవ బహుమతి రూ. 2వేలు నగదు బహుమతిని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అందించారు. ఈ నగదు బహుమతిని పెట్రోల్ బంక్ యజమాని డి.వసంతమ్మ తన వంతు ప్రోత్సాహకంగా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా సీఈఓ రవికుమార్, జిల్లా ఎస్ఎస్ఏ ఏపీసి వెంకటరమణ, పులిచెర్ల తహశీల్దార్ జయసింహ, ఎంఈఓ సిద్ధరామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రైతుకు ఊరటనిస్తున్న పూల సాగు

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం)

గతంలో టమాటా పంటకు ధర ఉందని ఆశతో మండలంలో చాలా మంది రైతులు టమాటా పంటను పండించారు. చివరి దశలో ధర పతనం కావడంతో నష్టపోయి అప్పులపాలయ్యారు. దీంతో పంట మార్పిడి కోసం పలువురు రైతన్నలు పండుగ సీజన్ నేపథ్యంలో బంతి, చామంతి, గులాబి వంటి పూల తోటలతోపాటు తీగ చిక్కుడు కూడా సాగు చేస్తున్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వరుసగా పండుగలు, శ్రావణ మాసం, పెళ్లిళ్లు, శుభకార్యాల కారణంగా పూలకు మంచి ధర ఉండటంతో నష్టపోయిన రైతులు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు.

మండలంలోని మార్కెట్‌లో బంతి పూలు కిలో రూ.100లు, చామంతి రూ.150 నుంచి 200లు, బేబి గులాబి రూ.200ల వరకు ధర పలుకుతున్నాయి. తోటలు బాగా పెరిగి ధర ఉన్న సమయంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో తేమ ఎక్కువైతే పూలమొక్కలు పోతాయని రైతులు దిగులు చెందుతున్నారు. పూలతోటలతోపాటు తీగ చిక్కుడు పంటలను రైతులు విస్తారంగా పండిస్తున్నారు. వర్షాలు అధికమైతే నష్టం తప్పదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పూలకు మంచి ధర ఉంది..

ఏ.సుబ్రహ్మణ్యం, బంతిపూల రైతు

గత టమాటా సీజన్లో రెండున్నర ఎకరాల్లో టమాటా పంట సాగు చేసి దాదాపు రూ.4లక్షలు నష్టపోయాం. ప్రస్తుతం పండుగలు సీజన్ కావడంతో పువ్వులు ధరలు ఉంటాయన్న ఆశతో బంతిపూల సాగు చేశాం. ప్రస్తుతం ధరలు కూడా బాగా ఉన్నాయి. ఇప్పటికీ కేవలం మూడు కోతలు కోసి మార్కెట్ కి తరలించగా రూ.70వేల వరకు ఆదాయం వచ్చింది. వర్షాల వలన తేమ శాతం పెరిగి దిగుబడి తగ్గిపోతుంది.

చిక్కుడు పంట ఆదుకుంటోంది..

వి.సుబ్రహ్మణ్యం, రైతు

గతంలో టమాటా పంట సాగుచేసి ధర లేక తీవ్ర నష్టాలను చూడాల్సి వచ్చింది. పెట్టిన పెట్టుబడి రాకపోగా అప్పులపాలయ్యాము. ఈసారి తీగ చిక్కుడు దీర్ఘకాలిక పంటను సాగు చేస్తున్నాం. ఈ పంట సంవత్సరం వరకు రాబడి ఉంటుంది. ప్రస్తుతం ఒకటిన్నర ఎకరాలో తీగ చిక్కుడు పంట చేశాను. కిలో చిక్కుడు రూ.60 నుంచి 70వరకు ధర ఉంది. నాలుగు సార్లు పంట అమ్మగా రూ.లక్ష వరకు ఆదాయం వచ్చింది. వాతావరణం అనుకూలిస్తే మంచి దిగుబడితోపాటు ఆదాయం పొందవచ్చు.

చిక్కుడు పంటను మార్కెట్‌కు తరలిస్తున్న రైతు వి.సుబ్రహ్మణ్యం, పూలతోటలో బంతిపూలు కోస్తున్న రైతు ఏ.సుబ్రహ్మణ్యం

9 వినతులు స్వీకరించిన కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మున్సిపల్ నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ 6, రెవెన్యూ 2, ప్రజారోగ్య విభాగం1 చొప్పున మొత్తం 9 వినతులు అందాయి. ఎంహెచ్ఓ డాక్టర్ పి.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి..

అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు

ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా వాటిని సమర్థవంతంగా పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పలు సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. ఫిర్యాదులకు సంబంధించి బాధితుల ఎదుట వీడియో కాన్ఫరెన్స్, సెల్ ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 45 ఫిర్యాదులు అందాగా అందులో చీటింగ్ 1, కుటుంబ తగాదాలు 9, వేధింపులు 3, ఇంటి తగాదాలు 6, భూ తగాదాలు 16, డబ్బు తగాదాలు 8, దారి తగాదాలు 2 ఉన్నట్లు తెలిపారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ



సమాజ సేవలో విశ్రాంత ఉద్యోగులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : గ్రామీణ ప్రాంతంలో పేదలకు సేవలు అందించనున్నట్లు విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఇటీవల రిటైరయిన నూతన సభ్యులను సన్మానించారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సభ్యులకు ఫిజియో తెరపి చేయించారు. సన్మానించడమైనది. గోపి రాజు సతీమణి రేవతి సభ్యత్వం పొంది, సంఘం అభివృద్ధికి రూ.51,116 వేల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం గౌరవ సభ్యులు యుగంధర్ రాజు, రామచంద్ర రాజు, ఆర్థిక కార్యదర్శి రామలింగం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృపా వర్మ, సభ్యులు బివి రమణ, నిర్మల జయకుమారి, భాస్కర్ రెడ్డి, చిరంజీవి, రమేష్ నారాయణస్వామి, అరుణాచలం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శరత్ కుమార్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - వాకాడు: మండల పరిధిలోని దుగరాజపట్నం (కొత్తూరు) గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకుడు శరత్ కుమార్ గతవారం అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. శరత్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ వెంట వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి కొడవలూరు దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కల్లూరు సర్పంచ్ దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, తూపిలి సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వైకాపా నాయకులు వాకాటి రవి, దుగరాజపట్నం వైకాపా నాయకులు, తదితరులు ఉన్నారు.

నులి పురుగులను నిర్మూలిద్దాం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :నులి పురుగులను సమూలంగా నిర్మూలించి జిల్లాలో ఎక్కడా కూడా వాటి జాడ లేకుండా నులిపేద్దాం అని గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. మంగళవారం నేషనల్ డీ వార్మింగ్ డే సందర్భంగా గూడూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ చేతుల మీదుగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు మండలం వ్యాప్తంగా ఈ వ్యాధి నివారణకు సంబంధించిన మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ రవీంద్ర బాబు, సి.డి.పి.వో మెహబూబి, చెన్నూరు పి.హెచ్.సి .డాక్టర్ జ్యోతి , సిబ్బంది మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పాలకమండలి నియామకం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర ఆలయ పాలకమండలిని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ చైర్మన్‌గా దిలీప్ కుమార్, సభ్యులుగా శ్రీధర్, సేతురామన్, పార్థిపన్, మునికుమార్, అమృత వల్లి, వాణి, పూజిత, చిలకమ్మ, ఎక్స్ ఆఫీసియో సభ్యులుగా మురళీధరన్‌లు నియమితులయ్యారు. పుత్తూరు శివాలయం ఆలయ కమిటీలో తమకు అవకాశం కల్పించిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, పాతబస్టాండు ప్రాంతంలో ఉన్న విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగిన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిధిగా శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత లయన్ బయ్యా రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ గూడూరు క్లబ్ సీనియర్ క్లబ్ అని, క్లబ్ పై ఉన్న అభిమానంతో ఎన్ని కార్యక్రమాలు ఉన్నా.. సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చానని తెలిపారు. తన చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్, కుర్చీలు, పేపర్ బాయ్‌కు సైకిల్ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. క్లబ్ అధ్యక్షుడిగా అక్కన రమణయ్య, కార్యదర్శిగా ఆర్ రవిచంద్ర, కోశాధికారిగా వీరేంద్రనాథ్ మిగతా సభ్యులతో ప్రమాణం చేయించారు. విద్యార్థులకు చేయూత అందించారు. నూతనంగా పలువురు క్లబ్ లో సభ్యులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డీఎస్ కుమార్,లయన్ ఎస్.ఎస్.వి రామ్మోహన్ రావు,క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్,ఆర్.వి రావు,మురళీ రెడ్డి,వాకాటి రామ్మోహన్ రావు,సోమిశెట్టి చెంచురామయ్య,సీనయ్య,రూపేష్ రెడ్డి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌తో నేతన్నలకు చేయూత

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఉచిత విద్యుత్ పథకంతో చేనేత, మరమగ్గ కార్మికులకు సీఎం చేయూతనందిస్తున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. సోమవారం నారాయణవనం, కైనికట్టు వీధిలో నేతన్నలు ఏర్పాటు చేసిన 'థ్యాంక్యూ టూ సీఎం సార్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత, మరమగ్గ కార్మికులు, సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలాజీ మెడికల్ కళాశాల, ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ వీరాస్వామి

ప్రజాశక్తి - రేణిగుంట:రేణిగుంట విమానాశ్రయం వెళ్లే మార్గంలోని శ్రీ బాలాజీ మెడికల్ కళాశాల ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ వీరాస్వామి ఎమ్మెస్, ఎంసిహెచ్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన తిరుపతి రుయా ఆసుపత్రి, కర్నూల్ మెడికల్ కాలేజీలలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించారు. ఆయనకు మెడికల్ కళాశాల చైర్మన్ డాక్టర్ పాణిగ్రాహి, కళాశాల డీన్ డాక్టర్ శివనాథన్, హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, జేఈవో డాక్టర్ నవీన్ కుమార్, ఆరోగ్యశ్రీ ఇన్చార్జి డాక్టర్ నరసింహ, ఏవో చైతన్యలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పాణిగ్రాహి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో మెడికల్ డిజిటల్ కార్డు మంజూరు చేస్తామన్నారు. కార్డు ఉన్నవారికి వారి కుటుంబ సభ్యులకు, దాదాపు ఉచితంగా వైద్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని వివిధ విభాగాల వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలం మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: శ్రీశైలం మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి ఓపెన్ హార్ట్ సర్జరీ అనంతరం నగరి సమీపంలో కనంమిట్ట వద్ద ఉన్న తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం కనంమిట్టకు చేరుకొని చక్రపాణి రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు నాగభూషణం రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు తదితరులు పాల్గొన్నారు.

100శాతం అక్షరాస్యతే లక్ష్యం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ:

బుచ్చినాయుడు కండ్రిగ మండలం సోమవారం ఉదయం వెలుగు కార్యాలయం లో అక్షర ఆంధ్ర ఉల్లాస్‌పై వాలంటీర్ టీచర్లకు సోమ వారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎంపిడీఓ వెంకటరత్నమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2029 లోపు 100 శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. యంఈఓ రవీంద్ర నాథ్ మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకత నిరక్షరాస్యు లకు తెలిజేయాలన్నారు. ఏపియం మునెయ్య మాట్లాడు తూ మండలంలో 7500 మంది వయోజనులు నిరక్షరాస్యులుగా ఉన్నారని తెలిపారు. వీరిని అక్షరాస్యులుగా తయారు చేయడానికి ప్రతి 10 మందికి ఒక వాలంటీర్ టీచర్‌ను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ దేవరీ, సిసిలు వెంకటరత్నం, వీరజిన్నప్ప, పయని, జీవ, విఒఏలు, వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ప్రదర్శన

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందిం చేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన హర్ ఘర్ తిరంగా కార్య క్రమంలో భాగంగా చిన్నగొట్టిగల్లు వీధుల్లో సోమవారం మండల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ జెండాను ఊరేగిస్తూ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, గిడ్డయ్య, తాసిల్దార్, భాగ్యలక్ష్మి, ఈవోపీఆర్డి సోమశేఖర్ రెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి మండల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024- 25 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బుచ్చినాయుడుకండ్రిగ వాస్తవ్యులు వెంకట రమణయ్య 2 లక్షల రూపాయలు గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేసి దానిపై వస్తున్న వడ్డీ 16 వేల రూపాయలను బాలికల విభాగంలో 523 మార్కులతో ప్రథమ స్థానం పొందిన సుప్రియకు ఎనిమిది వేల రూపాయలు, బాలుర విభాగంలో 529 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన జ్ఞానేశ్వర్‌కు ఎనిమిది వేల రూపాయల చొప్పున పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని వెంకట రమణయ్య తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య, వెంకటరమణయ్య సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెనూ పాటించండి

ప్రజాశక్తి - బుచ్చి నాయుడు కండ్రిగ:ప్రభుత్వ-పాఠశాలల్లో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకంలో మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు పెట్టాలని ఎంఈవో మునిసుబ్రమణ్యం తెలిపారు. నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు బోధించాలన్నారు. సోమవారం బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

ప్రజాశక్తి -దొరవారిసత్రం :మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శైల కుమారి తెలిపారు. భూసర్వే కోసం 4, అడంగల్ కొరకు 1, వచ్చినట్లు తెలిపారు. వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.

చిన్నపాటి వర్షానికే రోడ్డు గుంటల మయం

ప్రజాశక్తి - వాకాడు : తిరుపతి జిల్లా, వాకాడు బీసీ కాలనీ, ప్రధాన రహదారి, ఆర్ అండ్ బి రోడ్డు చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తోంది. స్థానికులు ఎన్నోసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేని తెలిపారు. రోడ్లపై గుంటల్లో పడి వాహనాలు అదుపుతప్పి ఎందరో గాయపడ్డారని వాపోయారు. అధికారులకు, నాయకులకు ఈ గుంటలు కనిపించకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. వెంటనే స్పందించి గుంటలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం తొట్టంబేడు మండలంలోని సాంబయ్యపాలెంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వివాహిత (22) కుటుంబంలో కొంతకాలంగా వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన ఆమె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. గుర్తించిన బంధువులు ఆమెను హుటాహుటిన శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.